ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 250, పేజీలు : 10+4 వెల : 6.50



ఇంటర్ మార్కుల సర్టిఫికెట్ కోసం 'డిజిలాకర్' 2లో

అమెరికా నిధులతోనే ఇజ్రాయెల్‌పై దాడి! 5లో




ఆదివారం ఇజ్రాయెల్ వైమానికదాడిలో గాజాలో ధ్వంసమైన ఓ మసీదు 5లో

## ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ

# వక్ఫ్ భూముల సమగ్ర సర్వే

## రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యం

### రూ. 75 కోట్లతో 5 గురుకుల పాఠశాలలు, 2 వసతి గృహాలు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకంద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు.ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు.నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు.

అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు ≫2

# ప్రకాశం బ్యారేజికి ప్రపంచ గుర్తింపు



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారు ఘనంగా చెప్పుకునే విజయవాడ ప్రకాశం బ్యారేజీకి ప్రపంచ వారసత్వసాగునీటి కట్టడంగా ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ (ఐసీఐడీ) సంస్థ గుర్తించింది. దేశంలో ఎంపికైన నాలుగు నిర్మాణాల్లో ఈ బ్యారేజీ ఒకటిగా నిలిచింది. ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ(ఐసిఐడి) సంస్ద ప్రపంచ వారసత్వ సాగునీటి కట్టడంగా ప్రకాశం బ్యారేజీని గుర్తించింది. వ్యవసాయ రంగంలో సమర్థవంతంగా నీటిని వినియోగించే వారసత్వ కట్టడాలను గుర్తించడానికి,వాటిపై చేసే పరిశోధనలను ప్రోత్సహించడానికి ఈ అవార్డును ఐసీఐడీ సంస్థ ప్రధానం చేస్తోంది. నవంబరు 2నుంచి 8వ తేది వరకు విశాఖలో ఐసీఐడీ 25వ కాంగ్రెస్‌ను నిర్వహిస్తారు. ఆ సందర్భంగా ప్రకాశం బ్యారేజీకి సంబంధించిన అవార్డును రాష్ట్ర జలవనరుల శాఖకు ప్రధానం చేస్తారు. జలవనరుల శాఖకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ≫2

**చీప్‌లిక్కర్ కుంభకోణంలో రూ. 41వేల కోట్ల దోపిడి నాసిరకం మద్యం విక్రయాలు** 7లో

**మీడియాతో మాజీ మంత్రి సోమిరెడ్డి ఫైర్**

## చంద్రబాబు కేసులపై
# నేడు కీలక తీర్పులు



**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకు సంబంధించిన కేసుల్లో సోమవారం కీలకం కానుంది. కాగా దిగువ కోర్టు నుంచి దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు బాబు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణలు, తీర్పులు వెలువడనున్నాయి. ఇదిలా ఉండగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి సిఐడి తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసిన ≫2






ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ఆదివారం హర్యానా హిస్సార్‌లోని వ్యవసాయ వర్సిటీ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

# ఎరువుల రాయితీకి బ్రేక్

## తగ్గింపు ధరలు నిలిపేసిన విదేశీ సంస్థలు

## డిఏపిపై టన్నుకు రూ.6,658 భారం

## యూరియాకు రూ.8, 321 రాయితీకి కోత

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ప్రపంచ సరఫరాలు కఠినతరం కావడంతో రష్యా కంపెనీలు భారత్‌కు రాయితీపై ఇప్పటి వరకూ అందించిన ఎరువులను నిలిపివేశాయి. భారతీయ రష్యా అతిపెద్ద సరఫరా దారుగా ఉండగా, డై అమోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) వంటి ఎరువులను తగ్గింపు ధరలకు రాయితీపై అంది స్తోంది. అయితే తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో రష్యన్ కంపెనీలు తగ్గింపు ధరలకు కాకుండా మార్కెట్ ధరలకే ఎరువులను అందించడంతో దాని ప్రభావం ప్రత్యక్షంగా పడబోతోందని కేంద్ర ఎరువుల, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. డీఏపీ, యూరియా, నైట్రేట్, పొటాష్, ఫాస్పరస్ (ఎన్‌పికె) ఎరువుల సరఫరాదారులు ప్రపంచ మార్కెట్ ధరలకే కాకుండా తగ్గింపుతో భారత్‌కు అందిస్తున్నాయి. ఇందులో భాగంగా డీఏపీ టన్నుకు 6,658.02 రూపాయల మేర రాయితో సరఫరా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 31వ తేదీతో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో రష్యా నుండి భారత్‌కు ఎరువుల దిగుమతులు 246 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 4.35 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. అయితే ప్రస్తుతం గ్లోబల్ ఎరువులధరలు గత రెండునెలలుగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం డీఏపీని భారత్‌లోని ఎరువుల కంపెనీలకు విదేశీ వ్యాపార సంబంధాల నిబంధనలకు అనుగుణంగా ఖర్చు మరియు సరుకు (సిఎఫ్‌ఆర్) ప్రాతిపదికన 47,446.52 రూపాయలకు అందిస్తున్నాయి. భారత్‌తో పాటు, ఇతర దేశాలకు సైతం ఇదే ధరకు రష్యన్ ఎరువుల కంపెనీలు సరఫరా చేస్తున్నాయి. అలాగే ఇప్పటి వరకూ టన్నుకు సుమారు 24,968.55 రూపాయల చొప్పున యూరియాను సరఫరా చేస్తుండగా, ఇప్పుడు ఖర్చు మరియు సరుకు ఆధారంగా ఈ ఎరువును టన్నుకు 33,289.96 రూపాయలకు పెంచి కోట్ చేస్తున్నాయని కేంద్ర ఎరువుల, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో దేశంలోని ఎరువుల కంపెనీలపై భారీగా భారం పడుతోంది. అయితే ఈ మేరకు అదనంగా పడే భారాన్ని భరించాలని ఎరువులు కంపెనీలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. కాగా ఎరువుల సబ్సిడీ కోసం ఇప్పటికే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో 1.75 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపుల కన్నాతక్కువ. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఎరువుల సబ్సిడీ 2.3 లక్షలకోట్ల రూపాయలు కేటాయించగా, ప్రస్తుత ఎరువుల సబ్సిడీ కోసం 1.75 లక్షలకోట్ల రూపాయలను కేటాయిం చింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపులకన్నా 25 శాతం మేర తక్కువగా కేటాయించడం విశేషం.

# వక్ఫ్ భూముల సమగ్ర సర్వే

≫అధికారులు నివేదికలకు అనుగుణంగా శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు..ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు.మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు..ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.వైద్యం.సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను,నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యం ఉండకూడదన్నారు.కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్హులను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి,అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.విజయవాడలో ఇటీవలే క్రిస్టియన్ పాస్టర్లకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకు ంటున్నట్లు వివరించారు.వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు,ఇమామ్,మౌజన్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీలకు సిఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు.మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతాంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఏపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు,నిర్దిష్ట సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.

## ఇంటర్ మార్కుల సర్టిఫికెట్ కోసం 'డిజిలాకర్'

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్‌పాసైన విద్యార్థుల తమ మార్కుల ధ్రువీకరణ పత్రాలను పొందేందుకు నూతన సదుపాయం అందుబాటులోకి వచ్చింది.ఇంటర్మీడియట్ బోర్డు "డిజిలాకర్"నుఅందుబాటులోకి తెచ్చింది. విద్యార్థుల పాస్‌సర్టిఫికెట్, మైగ్రేషన్, ఈక్వలెన్సీ,జెన్యూనినెస్ సర్టిఫికెట్లు ఎప్పుడు,ఎక్కడ కావాలన్నా తీసుకునే విధంగా "డిజిలాకర్‌లో ఉంచింది.రాష్ట్ర ప్రభుత్వసంబంధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌మైన జ్ఞానభూమిని డిజిలాకర్‌కు అనుసంధానం చేస్తారు. ఇప్పటికే విద్యాశాఖ ఈ లాకర్‌లో 1.14 కోట్ల మంది టెన్త్ సర్టిఫికెట్లును ప్రభుత్వం డిజిలాకర్‌లో ఉంచింది.ఇప్పుడు 2014 నుంచి 2023వరకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన455.53 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాసైన అంటే 2014కు ముందు ఏపీ విద్యార్థులు సైతం ఇందులో సర్టిఫికెట్లును అందుబాటులో ఉంచుతారు.ప్రస్తుతానికి ఈ సదుపాయం ఇంకా అందుబాటులోకి రాలేదు.త్వరలో వస్తుంది.దేశ చరిత్రలో ఇటువంటి సదుపాయం మన రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.డిజి లాకర్‌లో సర్టిఫికెట్లులో తప్పుడు పడిన పేరును సరిద్దుకనే అవకాశం ఉంటుంది.తల్లిదండ్రులు పేర్లు,పుట్టిన తేదీలను సవరించడం వంటి సేవలను కూడా దీని ద్వారా విద్యార్థులు పొందే అవకాశం ఉంది.ఇప్పటి వరకు ఏ కారణం చేతనైనా సర్టిఫికెట్లను పోగొట్టుకుని డూప్లికేట్ పొందడమంటే చాలా కష్టంగా ఉండేది.పోలీసులకు రిపోర్టు చేయడం,వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అఫిడవిట్‌తో సంబంధిత కళాశాలలో దరఖాస్తు చేసుకుంటే సుమారు రెండు,మూడు నెలలు ఎదురు చూస్తే తప్ప డూప్లికేట్ సర్టిఫికెట్ వచ్చేది.ఇప్పుడు విద్యార్థులకు ఆ బాధ ఉండదు..సుదీర్ఘ ప్రక్రియకు స్వస్తి పలుకుతూ డీజీ లాకర్‌తో జ్ఞానభూమిని అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థి సర్టిఫికెట్‌ను పొందవచ్చు.



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదివారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించిన దృశ్యం

# ప్రకాశం బ్యారేజికి ప్రపంచ గుర్తింపు

≫ లేఖ రాసింది.ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు దక్కడంపై కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని సీతానగరం విజయవాడలోని ఇంద్రకీ లాద్రి మధ్య కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించాలని 1798లో ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగి అయిన కెప్టెన్ బకల్ ప్రతిపాదించారు. 1832-33లో తీవ్ర వర్షాభావం వల్ల డొక్కల కరువు వచ్చింది. ఈ కరువు ప్రభావంతో కృష్ణా, ప్రకాశం జిల్లాల పరిధిలో 40శాతం ప్రజలు ఆకలితో మరణించారు.ఈ కరువు వల్ల ఆ సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీకి పన్నుల రూపంలో రూ.2.27 కోట్ల ఆదాయం తగ్గింది.ఇంత తీవ్ర కరువులోను కృష్ణానది జీవజలంతో ప్రవహిస్తూనే ఉంది. కృష్ణా జలాలను సాగునీటి అవసరాలకు వాడుకుంటే కరువు పరిస్థితులను ఎదుర్కోవచ్చని కెప్టెన్ బెస్ట్‌లేక్‌గా భావించారు. సీతానగరం, ఇంద్రకీ లాద్రి మధ్య ఆనకట్ట నిర్మించడం ద్వారా కృష్ణా నది జలాలను సాగునీటి అవసరాలకు మళ్లించడం ద్వారా దుర్భిక్షాన్ని ఎదుర్కోవచ్చని 1839-41 మధ్య వారు బ్రిటిష్ పాలకులకు నివేదించారు. కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించాలని సర్ ఆర్థర్ కాటన్ ప్రతిపాదించడంతో 1850 జనవరి ఐదో తేదిన ఈస్ట్ ఇండియా కంపెనీ బోర్డు ఆమోదించింది. 1852లో ఈ ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించి 1855 నాటికి రూ.1.75 కోట్లుతో పూర్తి చేశారు. అప్పట్లో ఈ ఆనకట్ట ద్వారా 5.8 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవారు. కృష్ణా నదికి 1952లో వచ్చిన భారీవరదలకు ఆనకట్ట కొట్టుకు పోయింది. ఆనకట్ట స్థానంలో 1954 ఫిబ్రవరి13వ తేదిన బ్యారేజ్ నిర్మాణాన్ని అప్పటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి ప్రకాశం పంతులు ప్రారంభించారు. ఈ బ్యారేజి నిర్మాణం 1957 డిసెంబర్ 24వతేదికి పూర్తయింది. 2.97 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ బ్యారేజ్ కోసం రూ.2.78 కోట్లు ఖర్చుచేసారు. బ్యారేజ్ ఆయకట్టును 13.08లక్షల ఎకరాలకు పెంచారు. నీటి నిల్వతోపాటు వాహనాల ప్రయాణించేలా రోడ్డు మార్గంతో బ్యారేజిని ఖర్చు చేసారు.బ్యారేజ్ ఆయకట్టును 13.08 లక్షల ఎకరాలకు పెంచారు. నీటి నిల్వతో పాటు, వాహనాలు ప్రయాణించేలా విధంగా రోడ్డు మార్గంతో బ్యారేజిని నిర్మించారు. ప్రకాశంపంతులు పేరు వచ్చే విధంగా ఆయన పేరిట ప్రకాశం బ్యారేజి అని పేరుపెట్టారు. 2005లో డెల్టా ఆధునీకరణలో భాగంగా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టును ఆధునీకరిం చింది. కాల్వలకు మరమ్మత్తులు జరిపి విస్తరిం చింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విస్తరించి కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలను ప్రకాశం బ్యారేజీ కీలక జలవనరుగా నిలిచింది.ఈ ప్రాజెక్టు ఇప్పుడు ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ(ఐసీఐడీ) సంస్థ గుర్తింపు లభించింది.ఇది మన విజయవాడకు దక్కిన గౌరవం!

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:08/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 196308
2nd Prize Rs.7000/- 54675
3rd Prize Rs.3500/-
09223 22354 30859 37414 53228
54259 68991 73859 82903 97977
4th Prize Rs.200/-
0584 1465 4425 5286 5373 7450 7936
9616 9731 9991
5th Prize Rs.100/-
0167 0623 2200 3136 4188 5744 6675
6703 7973 8186
6th Prize Rs.50/-
0132 1200 2680 4332 6613 7771 9246
0261 1323 2900 4452 6781 7784 9286
0432 1330 2984 4589 6851 7923 9435
0501 1338 3079 4606 6970 8013 9450
0549 1359 3114 4735 7096 8100 9560
0671 1882 3508 4770 7266 8269 9744
0693 1917 3509 4825 7287 8424 9766
0734 1948 3605 5031 7375 8679 9774
0753 2134 3621 5205 7419 8717 9780
0825 2212 3798 5305 7570 8846 9795
0860 2279 3968 5436 7579 8920
0867 2349 4143 5619 7626 8972
0970 2458 4146 5745 7655 8987
1088 2483 4289 5992 7725 9041
1143 2658 4300 6170 7769 9155

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 866239
2nd Prize Rs.7000/- 21232
3rd Prize Rs.3500/-
00348 00741 10209 15561 19817
21686 45753 85636 86041 95331
4th Prize Rs.200/-
0952 1294 2467 2597 3891 4028 4144
6916 8243 8962
5th Prize Rs.100/-
0096 2869 2874 3445 6326 6605 7025
7317 8324 9476
6th Prize Rs.50/-
0019 1642 4018 5504 6497 7600 8988
0085 2105 4067 5551 6515 7672 9026
0098 2318 4099 5612 6585 7790 9134
0373 2386 4183 5870 6594 7839 9136
0739 2470 4669 5979 6684 7868 9359
0788 2498 4859 6076 6785 7889 9616
0792 2792 5045 6089 6822 7897 9913
0868 3266 5046 6092 6839 8078 9941
1045 3275 5055 6160 6854 8128 9959
1101 3425 5162 6240 6927 8564 9965
1351 3567 5238 6334 6947 8575
1358 3589 5256 6412 7223 8579
1429 3709 5313 6419 7246 8790
1431 3877 5426 6421 7534 8887
1599 3975 5463 6495 7576 8925

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:08/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 696993
2nd Prize Rs.7000/- 03137
3rd Prize Rs.3500/-
05034 08758 16180 23624 31628
40693 48374 50462 60474 77222
4th Prize Rs.200/-
0497 0997 1588 2140 4939 5403 5954
6053 6495 9739
5th Prize Rs.100/-
0166 0523 3451 3944 4558 4920 6042
7090 7910 8053
6th Prize Rs.50/-
0091 1276 2925 4595 5771 8217 9299
0198 1358 3066 4609 5841 8315 9419
0213 1408 3327 4619 5875 8322 9450
0361 1435 3443 4727 6110 8425 9470
0400 1439 3845 4750 6340 8443 9562
0602 1493 3852 4794 6356 8513 9578
0660 1683 3992 4856 6657 8580 9580
0678 1871 3998 5064 6793 8744 9694
0877 2059 4119 5074 6838 8803 9730
0905 2212 4120 5185 6868 8807 9802
0995 2310 4122 5274 7058 8911
1089 2395 4208 5349 7066 9124
1106 2604 4238 5367 7128 9131
1160 2752 4274 5618 7646 9219
1230 2846 4592 5690 7928 9222

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 288312
2nd Prize Rs.7000/- 53917
3rd Prize Rs.3500/-
11663 31031 48837 71196 77505
82346 86357 90624 93851 95775
4th Prize Rs.200/-
0022 1199 2579 3295 5398 5541 5945
7381 7639 8206
5th Prize Rs.100/-
0762 0905 1314 3169 3181 3827 6122
6801 7943 9135
6th Prize Rs.50/-
0033 0901 2025 3822 5658 6817 8615
0063 1012 2328 3920 5712 7152 8692
0184 1078 2372 4191 5882 7156 8827
0205 1231 2554 4308 5895 7219 8898
0227 1276 2663 4455 5935 7377 9179
0453 1425 2776 4546 6296 7606 9501
0535 1482 2808 4598 6303 7619 9531
0551 1498 3043 4717 6320 7723 9642
0600 1631 3124 5078 6372 7791 9696
0670 1721 3269 5119 6395 7904 9863
0679 1726 3313 5272 6442 8015
0707 1875 3378 5280 6537 8162
0750 1913 3401 5477 6614 8270
0756 1948 3501 5571 6724 8313
0785 2010 3692 5588 6769 8575

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:08/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 521690
2nd Prize Rs.7000/- 96747
3rd Prize Rs.3500/-
16587 18368 21826 49448 53079
59495 63715 69125 91998 99319
4th Prize Rs.200/-
3307 4068 4266 4489 5116 5412 5655
7155 7311 8904
5th Prize Rs.100/-
0000 0752 1325 1763 3206 5240 6339
7720 8608 9865
6th Prize Rs.50/-
0042 1505 2618 3535 5540 7159 8631
0094 1597 2689 3940 5684 7400 8789
0157 1624 2814 3962 5849 7435 8809
0430 1625 2837 4303 5865 7543 9187
0438 1658 2899 4364 5951 7753 9456
0612 1733 2900 4440 6195 7770 9606
0639 1829 2904 4485 6370 7789 9663
0709 2026 2934 4505 6419 7871 9712
0773 2035 3052 4609 6439 8017 9824
0841 2122 3155 4625 6571 8148 9974
0913 2372 3160 4977 6668 8242
0941 2382 3318 5059 6831 8295
1138 2526 3342 5086 7025 8380
1163 2559 3406 5182 7055 8550
1462 2585 3466 5379 7143 8626

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 863787
2nd Prize Rs.7000/- 51604
3rd Prize Rs.3500/-
00108 09404 25121 44673 52896
63584 70533 85143 94939 99128
4th Prize Rs.200/-
0604 3301 3905 4309 5021 5898 6784
7207 8783 8834
5th Prize Rs.100/-
0306 0875 1958 3313 4464 4738 6063
8184 8845 9235
6th Prize Rs.50/-
0007 1645 3683 5002 6683 7653 9188
0051 1854 3797 5184 6870 7756 9245
0056 1991 3803 5222 6892 7845 9432
0084 2027 3854 5269 6909 7885 9610
0128 2039 3863 5423 6954 7887 9679
0293 2551 3963 5453 7011 7893 9715
0743 2648 4086 5495 7317 7913 9820
0815 2754 4216 5515 7326 8009 9944
0954 2756 4297 5522 7366 8471 9981
1308 3023 4470 5775 7396 8608 9995
1335 3114 4476 5863 7504 8789
1408 3359 4713 5864 7510 8790
1471 3362 4777 5952 7520 8997
1481 3479 4855 6322 7629 9073
1503 3664 4883 6640 7630 9116

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:08/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 771745
2nd Prize Rs.7000/- 94088
3rd Prize Rs.3500/-
10036 14287 25446 43668 52059
55658 62549 66769 82329 99861
4th Prize Rs.200/-
0118 1347 3025 3879 5755 6082 7102
7863 7939 9728
5th Prize Rs.100/-
0653 4177 5307 6314 6448 7707 7843
7859 8241 9350
6th Prize Rs.50/-
0063 2166 3400 4891 6789 7763 9108
0126 2335 3419 4959 6812 7813 9142
0130 2362 3502 5215 6818 7901 9340
0381 2529 3573 5401 6910 8072 9347
0486 2550 3584 5728 7031 8098 9452
0611 2645 3833 5866 7045 8379 9545
0690 2687 3878 5985 7090 8407 9581
0727 2723 3980 6032 7107 8509 9675
0819 2750 4120 6096 7141 8554 9678
0922 2754 4137 6099 7245 8593 9946
0948 2861 4451 6126 7260 8615
1535 3129 4463 6218 7286 8682
1835 3151 4644 6321 7354 8797
1843 3167 4647 6490 7526 8861
1885 3354 4668 6667 7594 8949

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 685466
2nd Prize Rs.7000/- 16335
3rd Prize Rs.3500/-
04856 07988 29000 36191 53597
66223 73577 84296 91165 91663
4th Prize Rs.200/-
1510 2048 2097 3809 5182 5992 6221
8540 9547 9887
5th Prize Rs.100/-
0847 1469 2975 3147 3532 4867 6799
7569 7670 9770
6th Prize Rs.50/-
0106 2312 3471 4495 5721 6749 8739
0140 2316 3472 4535 5793 6818 8952
0304 2347 3473 4545 5814 6861 8998
0911 2721 3498 4600 5839 7023 9059
0922 2897 3614 4641 5930 7068 9260
1026 2946 3642 4654 5989 7099 9459
1044 3089 3682 4887 6101 7174 9592
1110 3105 3687 5028 6118 7447 9633
1359 3133 3853 5074 6172 7459 9773
1441 3259 4040 5104 6173 7582 9783
1473 3313 4066 5143 6226 7640
1538 3409 4152 5153 6253 7735
1824 3432 4206 5470 6465 7911
2141 3437 4248 5594 6564 8381
2268 3441 4382 5719 6664 8616

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:08/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 132316
2nd Prize Rs.7000/- 64843
3rd Prize Rs.3500/-
02334 05828 11648 38715 45625
49708 64780 68296 94563 98676
4th Prize Rs.200/-
0681 0935 1597 2993 3578 3691 4011
6338 8361 8368
5th Prize Rs.100/-
4522 5726 6969 7275 7309 7534 7920
8677 8867 9820
6th Prize Rs.50/-
0168 1654 2678 4035 5821 6937 8820
0316 1674 2701 4207 5822 7178 9148
0342 1828 2902 4332 5841 7192 9427
0387 1843 3056 4394 5846 7341 9489
0573 2023 3165 4556 5938 7397 9496
0748 2167 3327 4603 6042 7527 9539
0882 2330 3440 4912 6274 7554 9553
1168 2365 3496 4921 6416 8022 9784
1191 2366 3515 5258 6451 8132 9890
1277 2409 3532 5524 6472 8403 9992
1395 2420 3706 5555 6525 8426
1444 2443 3718 5572 6730 8554
1445 2464 3786 5681 6766 8557
1468 2532 3970 5785 6810 8623
1512 2548 4021 5813 6838 8675

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 738432
2nd Prize Rs.7000/- 54110
3rd Prize Rs.3500/-
00864 08047 27608 28379 36499
53164 73652 74960 80990 85561
4th Prize Rs.200/-
0197 0652 2802 3186 3678 6119 6160
7244 8015 8674
5th Prize Rs.100/-
0185 1694 2205 3007 3596 4974 5655
6836 9379 9641
6th Prize Rs.50/-
0063 0969 2057 4102 6122 8092 9157
0092 0973 2074 4205 6306 8198 9293
0095 0998 2079 4484 6333 8285 9412
0267 1080 2264 4520 6511 8310 9457
0305 1203 2326 4784 6544 8396 9593
0366 1206 2546 4796 6910 8494 9648
0403 1223 2559 4805 7059 8518 9866
0471 1249 2585 4869 7280 8669 9871
0640 1288 2658 4956 7443 8767 9914
0671 1330 2674 5000 7604 8788 9938
0686 1390 3567 5292 7711 8941
0746 1790 3659 5459 7714 8969
0845 1834 3823 5504 7875 8973
0883 1913 3859 5597 7991 9009
0902 1947 3932 5983 7997 9029

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:08/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 697521
2nd Prize Rs.7000/- 86716
3rd Prize Rs.3500/-
18379 18474 29547 31232 31748
42541 42927 53808 64819 75624
4th Prize Rs.200/-
0357 0677 2807 2985 5897 7255 7516
8185 8668 8909
5th Prize Rs.100/-
1162 3165 6309 6917 6967 7078 7762
7862 9649 9857
6th Prize Rs.50/-
0111 1862 3263 4520 6176 7566 8648
0151 2066 3298 4842 6361 7620 8661
0206 2251 3387 5159 6425 7805 8715
0443 2288 3435 5364 6444 7858 8903
0590 2311 3527 5383 6594 7869 9139
0855 2438 3532 5405 6805 7921 9195
0931 2623 3912 5466 6858 8037 9472
0936 2728 3925 5616 6868 8105 9570
1083 2745 3998 5703 6927 8106 9849
1183 2786 4022 5748 7122 8199 9963
1398 2875 4044 5962 7263 8257
1450 2923 4127 5978 7315 8360
1572 2996 4133 5986 7387 8525
1635 3192 4351 6050 7400 8549
1855 3226 4482 6104 7512 8624


DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 449387
2nd Prize Rs.7000/- 73635
3rd Prize Rs.3500/-
16665 27341 38550 49914 51255
62293 62810 73819 84195 95229
4th Prize Rs.200/-
3011 3203 3333 4474 5721 5791 6637
7381 8450 9210
5th Prize Rs.100/-
0514 2086 3194 6445 6446 7478 7884
8634 8884 9038
6th Prize Rs.50/-
0163 1277 2314 3377 5076 6695 8820
0170 1299 2390 3616 5157 7132 8882
0266 1450 2393 3628 5227 7143 9045
0481 1558 2624 3664 5415 7152 9367
0553 1590 2656 3806 5460 7256 9371
0567 1635 2818 3810 5462 7302 9490
0629 1638 2862 3916 5510 7347 9510
0673 1761 2982 3988 5720 7405 9655
0781 1787 3013 4014 5804 7417 9801
0808 1880 3048 4036 5971 7945 9825
0859 2001 3049 4073 6119 8108
0865 2030 3175 4121 6272 8594
0889 2042 3238 4273 6341 8723
0945 2059 3340 4861 6416 8759
1197 2186 3342 4897 6439 8816

## డిపిఆర్‌కే పరిమితం

# అన్నమయ్య కాలిబాట మార్గం!

## నేడు టిటిడి బోర్డు రెండవ సమావేశం





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడైన వాగ్గేయకారుడు "అన్నమయ్య" శేషాచలం అటవీమార్గంలో కాలినడకన వచ్చిన బాటను అభివృద్ధిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం మూడేళ్లక్రిందట తీసుకున్న నిర్ణయం డిపిఆర్‌కే పరిమితమైంది.ఇప్పుడు ఈ అంశం కాగితాల్లోనే మిగిలింది. అన్నమయ్యబాలిబాట అభివృద్ధికిడీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డిపిఆర్)కూడా తయారు చేయాలని అటవీశాఖ, టిటిడి ఇంజనీరింగ్ అధికారులకు 2021లో అప్పటి పాలకమండలి ఆదేశించింది. అప్పట్లోనే వేగంగా ఇంజనీరింగ్ అధికారులు, అటవీ అధికారులు అటవీప్రాంతంలోని కాలిబాటను కూడా సంయుక్తంగా పరిశీలించారు. అటవీప్రాంతంలో వన్యప్రాణులకు ముప్పువాటిల్లకుండా కాలిబాటను తీర్చిదిద్దాలని ప్రతిపాదనలు చేశారు. తిరుమలకొండపై పార్వేటమండపం వద్ద నుంచి మామండూరు మీదుగా పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఈ కాలిబాట ఉండటంతో తిరుమలకు మూడవఘాట్‌రోడ్డుగా ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. అన్నమయ్యకాలిబాట మార్గాన్ని పూర్తిగా నడకదారి భక్తులకు వీలుగా నిర్మించాలనే యోచన దాదాపు తొమ్మిదేళ్లుగా ఉంది. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి "అన్నమయ్య కాలిబాట"మార్గం అభివృద్ధిచేయాలని అకుంఠిత దీక్షతో ప్రతి ఏడాది రాజంపేట పరిసరాల్లోని గ్రామస్థులతో, వెంకన్న భక్తులతో కలసి తిరుమలకు నడచివస్తున్నారు. ఈ కాలిబాట అభివృద్ధిపై రెండేళ్ల క్రిందట టిటిడి పాలకమండలి సమావేశంలోనూ చర్చించి నిర్ణయించారు. అయితే మూడేళ్లుగా డిపిఆర్‌తోనే కాలం వెల్లబుచ్చుతున్నారు. ప్రస్తుతం టిటిడి పాలకమండలి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన నడుస్తోంది. ఆయన ఛైర్మన్‌గా సోమవారం రెండవసారి పాలకమండలి సమావేశమవుతోంది. 15వతేదీ నుండి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యాలు, కల్పించాల్సిన ఏర్పాట్లు, గరుడసేవ రోజు తీసుకునే చర్యలు, భక్తుల సంఖ్యకు తగ్గట్లు సదుపాయాలు, మార్కెటింగ్ కొనుగోళ్లకు సంబంధించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగులకు బ్రహ్మోత్సవాల బహుమానంపై నిర్ణయం తీసుకునే వీలుంది. తిరుమలకు ప్రస్తుతం తిరుపతి అలిపిరి నడకదారి,శ్రీవారిమెట్లమార్గం నడకదారులుగా ఉన్నాయి. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుండి ఈ మార్గాలే భక్తులకు నడకదారులుగా ఖ్యాతి.

2021వ సంవత్సరంలో సంభవించిన బలమైన వరదల సమయంలో తిరుమల ఘాట్‌రోడ్డులో రోడ్లు కోతకు గురవడం, రక్షణగోడలు ధ్వంసమవడం జరిగిపోయింది. కాలినడక మార్గాల్లో బండరాళ్లు జారిపడ్డాయి. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవాంతరాలు కలగడమేగాక టిటిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఏకంగా పదిరోజులు తిరుమల రెండోఘాట్‌ను మూసివేసి మొదటిఘాట్‌పైనే రాకపోకలు సాగించేలా చూశారు. ఈ సమయంలో తిరుమలకు ప్రత్యామ్నాయంగా మూడోఘాట్‌రోడ్డు (కాలిబాట)అవసరాన్ని టిటిడి గుర్తించింది. ఇందుకు అన్నమయ్యకాలిబాటను తీర్చిదిద్దే యోచనతో ప్రతిపాదనలు రూపొందించింది. కడపవైపు నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు అన్నమయ్యకాలిబాట మార్గం ఉపయోగపడేలా చూడాలని భక్తుల విశ్వాసం. రానున్న నాలుగైదునెలలు కీలకం కావడం, 2024లో ఎన్నికలు జరగనుండటంతో డిపిఆర్‌తోనే సరిపెట్టేస్తారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# చంద్రబాబు కేసులపై నేడు కీలక తీర్పులు

≫ సంగతి తెలిసిందే. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌కు సంబంధించి, ఎపి హైకోర్టుకు సిఐడి సమర్పించిన డాక్యుమెంట్లను తమముందు ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ కేసులో సోమవారం విచారణ జరగనుంది.. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన సుప్రీం కోర్టు ఇక ఇదే కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు వేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడలోని ఎసిబి కోర్టు సోమవారం నిర్ణయాన్ని వెల్లడించనుంది. అంతేకాదు దీంతోపాటు మరోసారి పోలీసు కస్టడీకి కోరుతూ సిఐడి వేసిన పిటిషన్‌పై సైతం సోమవారం ఎసిబి కోర్టు తన నిర్ణయాన్నివెల్లడించ నుంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగియగా, న్యాయమూర్తి తీర్పును సోమవారానికి వాయిదావేసి వైనం విదితమే. సిఐడి తరపున వాదనలు, ఎఎజి పొన్నవోలు విన్పిస్తూ.. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలన్నారు. అదేవిధంగా దీనిపై చంద్ర బాబు తరపు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే.. చంద్రబాబును ఇప్పటికే పోలీసు కస్టడీకిఇచ్చారని వాదించారు.. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వుచేసిన హైకోర్టులోనూ సోమవారం చంద్రబాబుకు సంబంధించిన మూడు బెయిల్ పిటిషన్లపై తీర్పులు వెల్లడికాను న్నాయి.. రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్, అంగళ్లు, ఫైబర్ నెట్‌కేసుల్లో బెయిల్ కోసం చంద్రబాబు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల వాదనలు ముగియటంతో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తీర్పులను రిజర్వు చేసిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 9-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
దశమి మ.12.37, ఆశ్లేష పూర్తి.
వ.సా.5.08-6.56
దు.మ.12.18-1.05, 2)
మ.2.40-3.27
శుభసమయం లేదు, హస్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వ్యాపారస్తుకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**వృషభం :** నిష్కారణమైన ఆంతరంగిక భయం నుండి బయటపడతారు. వాహనయోగం.

**మిథునం :** మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. ప్రయాణాలు లాభించవు.

**కర్కాటకం :** చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న వ్యవహారాలను సమస్యలను పరిష్కరించుకుంటారు.

**సింహం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**తుల :** విదేశాలలోని మీ వారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం :** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు :** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కుంభం :** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు.

**మీనం :** లాభించదు అనుకున్న ప్రతి విషయాన్ని నిర్మొహమాటంగా త్రోసి

- శ్రీమతి చిల్లూరి శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భక్తుల మధ్య మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు!

## 15నుండి 23వరకు మాడవీధుల్లో వాహనసేవలు



**తిరుమల,అక్టోబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** అధికామాసం కారణంగా ఈ ఏడాది ఏడుకొండల వేంకటేశ్వరునికి ఇప్పటికే ముగిసిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల స్ఫూర్తితో మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం ముఖ్యమైన వాహన సేవలఘట్టాలను నిర్ణయించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 15వతేదీ నుంచి 23వతేదీ వరకు కన్నుల పండువగా జరిపించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. 14వతేదీ రాత్రి వసంతోత్సవ మండపంలో అంకురార్పణ ఘట్టంతో శ్రీకారం చుడుతున్న తొమ్మిదిరోజుల ఉత్సవాలకు చివరగా చక్రస్నానంతో ముగింపు ఉంటుంది. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాల (సెప్టెంబర్ 18నుంచి 26వరకు)ను, వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించి, లక్షలాదిమంది భక్తులు వీక్షించేలా చూశారు. మరోసారి దేవదేవుడు ఏడుకొండలవాడి నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో జరిపించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. దసరా సెలవులు వస్తుండటంతో తిరుమలకు అశేష సంఖ్యలో భక్తులు చేరుకుని వాహనసేవలు వీక్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహన సేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెడుతున్నారు. తిరుమలలోనవరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైభవంగా విజయవంతంగా నిర్వహించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కసరత్తు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఐదవరోజురాత్రి గరుడసేవ 19వతేదీ గురువారం జరుగుతుంది. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్‌దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. అన్ని ఆర్జితసేవలు 14వతేదీ నుండి రద్దయ్యాయి. గతనెలలో జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 5.47 లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రానున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి. వాహనసేవల వీక్షణకు భక్తులు భారీగా తరలివచ్చే సూచనలు ఉన్నాయి.



పట్టువస్త్రాలను తీసుకువస్తున్న దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు

## ఘనంగా ముగిసిన కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో 21 రోజులు పాటు జరిగిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో గత నెల 18 నుండి ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం నాటితో ముగిశాయి. ఈమేరకు ఈనెల 19న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు 27న జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవతో ముగిశాయి. అదేవిధంగా 28న అధికార నందివాహనసేవతో ప్రారంభమైన ప్రత్యేక ఉత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను 21 రోజులుపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడంలో ఆలయ అధికారులు సఫలీకృతులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉభయదారులు పోటీలుపడి ఉత్సవాలను నిర్వహించడంతో వైవిధ్యభరితంగా ఉత్సవాలు సాగాయి. అలాగే ఉత్సవాల సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో సంప్రదాయమైన రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆహుతులను రంజింపజేశారు. రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ కాణిపాకం సందర్శనార్థం వచ్చే భక్తులకు 21 రోజులుపాటు దేవస్థానం ఆధ్వర్యంలోని నితాన్నదాన పథకం ఉచితభోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమానికి భక్తులనుండి అనూహ్య స్పందన లభించింది. ఇదిలావుండగా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు కీలకపాత్ర పోషించారు.

చితూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవి శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు భారీబందో బస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు ప్రణాళికలతో చిన్న చిన్న అవాంచనీయ సంఘటనలు సైతం కూడా జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

## నేడు విజయవాడలో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు విజయవాడలో పర్యటిస్తారు. రాష్ట్రంలో ఆయన ఇటీవల కాలంలో పార్టీ సంస్థాగత అంశాలపై పూర్తి దృష్టిని పెట్టారు. ఈ క్రమంలో ఆయన "వై ఆంధ్రానీడ్స్ జగన్' పేరిట విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే అధికార పార్టీ క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధుల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేతో, పార్టీ కో-ఆర్డినేటర్, ఇతర పార్టీ బాధ్యులు, నగర, పురపాలక సంఘాల చైర్మన్లు, ఎఎంసీచైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతరులు 8,222 మంది పాల్గొంటారు. సిఎం జగన్ ఉదయం 10.30గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఈ కార్యక్రమానికి చేరుకుంటారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఎన్నికలకు క్యాడర్‌ను సమాయత్తం చేయనున్నారు. రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు.

# న్యాయం జైలులో ఉంది

## అన్యాయం యధేచ్ఛగా బయట తిరుగుతోంది: మాజీ ఎమ్మెల్యే వనమాడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబరు 8, ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో న్యాయం అంధకారంలోకి కూరుకుపోయిందని నిజాయతీ పరుడు జైల్లో మగ్గుతున్నాడని అవినీతిపరుడు యదేచ్ఛగా బయట తిరుగుతున్నాడని అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ న్యాయాన్ని కనుచూపు మేరలో లేకుండా జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాకినాడ సిటీ నియోజకవర్గంలో వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో 26వ రోజు బాబుకు తోడుగా మేము సైతం అంటూ స్వర్ణకారుల సంఘం కార్మికులు, మెరైన్ లేత వర్క్స్ అసోసియేషన్, శ్రీ భగీరథ సగర సంఘం, షీట్‌మెటల్ వర్క్స్ అసోసియేషన్ సభ్యులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్‌రావు, గ్రంధి నారాయణరావు పాల్గొని దీక్ష పరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేశారు. స్వర్ణకారుల, వడ్రంగి, సగర, షీట్‌మెటల్, లేత్ వర్క్స్ కార్మికుల పనిముట్లను దీక్షా శిబిరం నందు ప్రదర్శించి వినూత్న నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు నేడు అగమ్య గోచరంగా తయారైందని, జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గాలను అరాచకాలను ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ నియంత పాలన సాగిస్తున్నాడని, తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించి అభివృద్ధి చేసిన చంద్రబాబుపై ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ తప్పూ చేయకపోయినా అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టారని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముందుగా 3వేల కోట్ల అవినీతి జరిగిందని, తర్వాత 370 కోట్లు అని, ఇప్పుడు 27కోట్లు అంటున్నారని, ఓటమి భయంతో వైఎస్సార్సీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి తాడేపల్లి ప్యాలస్‌లో పైశాచిక ఆనందం పొందుతున్నాడని, ప్రభుత్వ హాయాంలో కులవృత్తులపై ఆధారపడిన వర్గాలకు సబ్సీడా ద్వారా పనిముట్లను అందజేసి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, నేడు అన్ని వర్గా ్గల్ని మోసం చేసి అరాచక పాలన చేస్తున్న జగన్మోహనరెడ్డి ని ప్రజలు ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరవ శ్రీనివాసరావు, చేబ్రోలు వీరబాబు, పుట్టాభాస్కర్‌రావు, ప్రసాద్, అప్పారావు, సంగాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బండారు వ్యాఖ్యలపై సుప్రీం కోర్టుకు వెళ్తా - మంత్రి ఆర్కే రోజా

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ మూర్తి వ్యాఖ్యలపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానని, న్యాయపరంగా పోరాడాతనని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. తనపై అత్యంత లజ్జకరంగా, సిగ్గులేకుండా కువిమర్శలు చేసిన బండారు వంటి చీడపురుగులను ఏరిపారేయలంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. తనపై బండారు చేసి వ్యాఖ్యలను రాజకీయాలకతీతంగా ఖండించిన మహిళలకు, వివిధ పార్టీ మహిళా నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలను కించపరిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. చంద్రబాబు జైలుకెళ్లడంతో టిడిపినేతలకు పిచ్చెక్కిం దన్నారు. చంద్రబాబు తప్పు చేయకుంటే ఎందుకు బయటకు రాలేకపోతున్నారన్నారు. టిడవిపి ఫెయిల్యూర్‌ను డైవర్ట్ చేయడానికి నన్ను టార్గెట్ చేసారన్నారు. టిడిపి, జనసేనకు దిగజారుడు రాజకీయాలే తెలుసునన్నారు. అడ్డగోలు వాగుళ్లతో టిడిపి నేతలు ప్రజాదరణ పొందలేరన్నారు. చంద్రబాబుపై సిఐడి పక్కా ఆధారాలతో కేసు నమోదుచేసిందన్నారు. చంద్రబాబుపై నేరాభియో గానికి సంబంధించి ఆధారాలను గమనించిన తరువాత కోర్టు న్యాయపరిధిలో వ్యవహరించింద న్నారు. ఇందుకు ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందన్నారు. తాను చేసే విమర్శలు రాజకీయ కోణంలోనే ఉంటాయన్నారు. తనపై అనుచిత ఆరోపణలు చేసిన బండారును సనామనించిన వారు ఏ స్థాయికి దిగజారారో ఆలోచించాలన్నారు.

## గణనాథునికి దుర్గగుడి తరపున పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సిద్ధి, బుద్ధి సమేత గణనాథులకు విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలనుసమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున ఆలయ ఛైర్మన్ రాంబాబు, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, అర్చకులు, పాలకమండలి సభ్యులు, ఆదివారం ఉదయం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వీరికి ఆలయ ఈఓ వెంకటేశు, మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో దుర్గగుడి ఆలయ ఏఈఓ రమేష్, కాణిపాకం ఆలయ ఎఇఒ ఎస్వీ, కృష్ణారెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, దుర్గమ్మ దేవస్థానం, సిబ్బంది, అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి: ఎపియుడబ్ల్యుజె

## విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కంచల జయరాజ్

## ఎపియుడబ్ల్యుజె అర్బన్ కమిటీ అధ్యక్షుడిగా చావా రవి



విజయవాడ ఎపియుడబ్ల్యుజె అర్భన్ కమిటీ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

**విజయవాడ, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో, రాష్ట్రంలో పాత్రికేయులు, ప్రచురణ, ప్రసార మాధ్యమాల నియంత్రించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబులో జరిగిన "ఎపియుడబ్ల్యుజె" విజయవాడ యూనిట్ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. మీడియాపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామిక విలువలను కాలరాస్తున్నాయని, అటువంటి చర్యలను అడ్డుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది. వైఎస్సార్సీపి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలకోరింది. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ప్రెస్ అకాడమీ పాలకవర్గం ఏర్పాటుతో పాటు వృత్తిపరమైన కమిటీలు అన్నింటిని నియమించాలని రైల్వే పాసులు పునరుద్ధరించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. "ఎపియుడబ్ల్యుజె" అర్భన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన ఆదివారం ఉదయం విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లోని జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధులుగా "ఎపియుడబ్ల్యుజె" రాష్ట్ర అధ్యక్షులు ఐవిసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు తూట్లు పొడిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పాత్రికేయులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. మీడియా, పాత్రికేయులను పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం మీడియా కమీషన్‌ను, పత్రిక చట్టాన్ని తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో "ఎపియుడబ్ల్యుజె" విజయవాడ కమిటీ, విజయవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

"ఎపియుడబ్ల్యుజె" విజయవాడ కమిటీ అధ్యక్షులుగా చావా రవి, ఉపాధ్యక్షులుగా ఎంవి సుబ్బారావు, సురేంద్ర కుమార్, కార్యదర్శిగా ఆర్ఎస్ కిరణ్ (వసంత్), కోశాధికారిగా పివి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా జిబి బాబు, జి.శ్రీనివాస్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యం.బురయ్యతో పాటు మరో ఆరుగురిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కంచల జయరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం.మురళీకృష్ణ, టి శివరామకృష్ణ, కార్యదర్శిగా దాసరి నాగరాజు, సహాయ కార్యదర్శిగా ఇవి కోటిరెడ్డి, పి రత్నాకర్‌రావు, ట్రెజరర్‌గా సయ్యద్ అహ్మద్ హుస్సేన్‌తో పాటు మరో ఆరుగురిని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

# ఆశా వర్కర్లు దేవుళ్లతో సమానం

## ఆశా వర్కర్ కృపమ్మ కుటుంబానికి లోకేష్ రూ.2లక్షల ఆర్థికసాయం



కృపమ్మ కుటుంబానికి ఆదివారం ఆర్థికసాయం అందజేస్తున్న పంచుమర్తి అనురాధ, పీతల సుజాత, నన్నపనేని రాజకుమారి తదితరులు

**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లి ఆశావర్కర్ రేపూడి కృపమ్మ కుటుంబానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మంజూరుచేసిన రూ.2లక్షల ఆర్థికసాయాన్ని టిడిపి మహిళా నేతలు అందజేశారు..ఆదివారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, రాష్ట్ర మహిళ కార్పొరేషన్‌మాజీ ఛైర్ పర్సన్ నన్నపనేనిరాజకుమారి కృపమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఈ ఆర్థికసాయం అందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనురాధ మాట్లాడుతూ, ఆశా వర్కర్లు దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా అధిక పనిఒత్తిడి కారణంగానే కృపమ్మ మృతి చెందిందని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు సరైన ట్రైనింగ్ ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఒత్తిడికి గురిచేస్తోందని విమర్శించారు. అరకొర జీతాలు ఇస్తూ ఆశా వర్కర్లకు నవరత్నాలు ఆపేశారని అన్నారు.. ఆరోగ్య సురక్ష పేరుతో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా బిపి, షుగరు ముందలే ఇస్తున్నారని అనురాధ విమర్శించారు. టిడిపి, సిఐటియు రెండు రోజుల నిరసనతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. తమ పార్టీ నేత లోకేష్ బాధలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అనురాధ పేర్కొన్నారు.

# బిసిల జనగణనపై నోరెత్తని జగన్‌రెడ్డి

## టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో బిసిల జనగణన

## పొలిట్ బ్యూరో సభ్యుడు 'యనమల' వెల్లడి



**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బిసిల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే బిసిల జనగణనపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు బిసిలకు తీరని ద్రోహం చేస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. దేశంలో అనిన రాష్ట్రాలకంటే ముందే టిడిపి హయాంలో శాసనసభలో బిసి జనగణనపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు. ఇప్పటి వరకు ఆమోదంపై సిఎం ఎందుకు శ్రద్ధ పెట్టలేదని ప్రశ్నించారు.. ఢిల్లీ పర్యటనల్లో బిసి జనగణన గురించి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. జగన్‌కు బిసిల అభివృద్ధి ఇష్టంలేకే బిసిల జనగణనపై నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.. బీహార్‌లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం జనగణన మొదలుపెట్టి పూర్తి చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లోమాత్రం అక్రమ కేసులు, వేధింపులతో జగన్‌రెడ్డి మునిగి తేలుతున్నారని అన్నారు. టిడిపి మహానాడులో కూడ బిసి జనగణనపై తీర్మానం చేయటం జరిగిందని అన్నారు. బిసి జనగణనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోనసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంటే,, పెత్తందార్ల కోసమే వైఎస్సార్సీ పనిచేస్తోందని అన్నారు.. బిసి సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చి 139 కులాలకు టిడిపి సమన్యాయం చేస్తే జగన్‌రెడ్డి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ పెత్తందారులకు కాపలాదారుడిగా మారారని అన్నారు.. బిసిల అభ్యున్నతి కోసం మురళీధర్‌రావు కమిషన్‌ను ఏర్పాటు చేయటంతోపాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, చేతి వృత్తిదారులకు ప్రోత్సాహం, బిసిలకు సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, బిసి స్టడీ సర్కిళ్లు, బిసిలకు విదేశీ విద్య, ఆదరణ వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది తెదేపానే అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే బిసి జనగణన చేపట్టి బిసిల అభివృద్ధికి బాటలు వేస్తామని యనమల పేర్కొన్నారు.

## ఆయుర్వేద మందుల దుకాణాల నిర్వహణకు సేల్ లైసెన్స్ అవసరంలేదు

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయుర్వేద మందుల దుకాణాల నిర్వహణకు 'డిపార్టుమెంట్ ఆఫ్ ఆయుష్".ఆంధ్రా బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద నుంచి సేల్ లైసెన్స్ పొందాల్సిన అవసరం లేదని ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ (ఆయుర్వేద) అధ్యక్షుడు డాక్టర్ వేముల భాను ప్రకాష్ తెలిపారు. డ్రగ్ కాస్మొటిక్ యాక్ట్-1940లో రిటైల్ ఆయుర్వేదం మందుల దుకాణాల గురించి పేర్కొనలేదన్నారు. ఈ చట్టానికి అనుగుణంగానే ప్రస్తుతం దేశవ్యాప్తంగా మందుల దుకాణాల నిర్వహణ జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఇదే విషయం స్పష్టమైంది. దీనికి అనుగుణంగానే చర్యలు ఉండాలన్నారు. రాష్ట్రంలో ఆయుష్, ఆంధ్రాబోర్డు ఫర్ ఆయుర్వేద నుంచి సేల్ లైసెన్స్ పొందాలని తాజాగా ప్రభుత్వం చెబుతుంది. ఆంధ్రాబోర్డు ఫర్ ఆయుర్వేదకు గవర్నింగ్ బాడీ లేదు. అది నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ 2020 ప్రకారం పనిచేస్తోంది. దానికి ఉనికి ప్రశ్నార్ధకంగా మారింది.

# చిత్తూరు, తిరుపతి జిల్లాల సిట్టింగ్ ఎమ్మెల్యే టిక్కెట్లపై అంచనాలు

**తిరుపతి, అక్టోబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం మొదలైంది. నిర్ణీత సమయంలోనే 2024లో ప్రభుత్వం ఎన్నికలకు సమాయత్తమవుతున్నా....అందుకు వైఎస్సార్సీ శ్రేణుల్ని, మంత్రులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలను సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యాచరణ రూపొందించారు. ఆ దిశగా వేస్తున్న అడుగుల్లో విజయవాడలో సోమవారం(నేడు)ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు సొంతజిల్లా అయిన చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 14నియోజకవర్గాలకు గాను 13స్థానాల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు.

నవరత్నాలతో...పేదప్రజల ఆకాంక్షలే పార్టీ సిద్ధాంతం నినాదంతో 2019లో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర సునామితో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాను అన్ని నియోజకవర్గాలు ఆపార్టీ దక్కించుకుంది. గత నాలుగుసంవత్సరాలుగా 13మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఒకరు ఉపముఖ్యమంత్రి, మరో ఇద్దరు మంత్రి పదవుల్లో కొనసాగుతున్నారు. ఇదే సమయంలో రెండేళ్ల క్రిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో సహా మున్సిపల్, తిరుపతి, చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లోనూ పార్టీ సత్తాచాటి జిల్లాలో ఎదురులేని నేతలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు విజయ బావుటా ఎగరవేస్తూ వచ్చారు. అయితే ఈ ఏడాది జరిగిన చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందారు. అప్పటి నుంచి తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వైఎస్సార్సీ అంచనాలు వేస్తున్నా ప్రతిపక్ష టిడిపిని ఎక్కడకక్కడ అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో 2024ఎన్నికలకు సమాయత్తమయ్యే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పక్కా వ్యూహం రచించారు. ఓ సర్వే సంస్థ ప్రతినిధులు జరిపిన సర్వేల ఆధారంగానేగాక పార్టీకి క్షేత్రస్థాయిలో ఉన్న బలాన్ని బేరీజువేసుకుని సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, వారి భవిష్యత్తుపై నివేదికలు సిద్ధంచేసుకున్నారనేది పార్టీలో చర్చ. ఇప్పుడు సోమవారం విజయవాడలో ఎమ్మెల్యేలు, మంత్రులతో, ప్రతినిధులతో సమావేశమవుతుండటంతో ఉభయ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేల్లో టిక్కెట్ భవితవ్యం ఏమిటనే సందిగ్ధత నెలకొంది. ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల్లో ఉన్న విశ్వాసం బట్టి భవిష్యత్తు నిర్ణయిస్తారనే వ్యాఖ్యలు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొంత టెన్షన్‌కు కారణంగా మారింది. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలు ఎవరనేది ఇప్పటికే సమాచారం ఉన్నా సత్యవేడు, గూడూరు, సూళ్ళూరుపేట నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా కొత్తవారిని తెరపైకి తీసుకువచ్చే అవకాశం లేకపోలేదనేది పార్టీవర్గాల్లో చర్చ మొదలైంది. ఉభయజిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో బాటు మరో నలుగురు సిట్టింగ్‌లకు మినహా మిగిలిన వారికి టిక్కెట్ వచ్చే అవకాశం లేదనేది గుప్పుమంటోంది.

ఇప్పటికే చంద్రగిరి టిక్కెట్ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడికే కేటాయిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టత ఇచ్చారనే విషయం తెలిసిందే. తిరుపతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పేరు ఖరారైందనేది పార్టీవర్గాల సమాచారం.

## నేటి నుంచి పుణె ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 8 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం పుణె హడాప్సర్-హైదరాబాద్-పుణె హడాప్సర్‌ల మధ్య నడుపుతున్న నెంబర్ 17014/13 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 09 సోమవారం నుంచి సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమ, గురు, శనివారాల్లో ఖాజీ పేట నుంచి పుణె హడాప్సర్‌కు బయల్దేరే నెం.17014 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఖాజీ పేట నుంచి సాయంత్రం 6:15 గంటలకు బయల్దేరి, జనగాం 06:59/07:00, భువనగిరి 07:29/30, సికింద్రాబాద్‌కు రాత్రి 8:25/35, బేగంపేట 08:46/47, లాతూర్ రోడ్ తెల్లవారు జామున 03:00/05, పుణె హడాప్సర్‌కు ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో పూణె హడాప్సర్ నుంచి ఖాజీ పేటకు బయల్దేరే నెంబర్ 17013 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో మధ్యాహ్నం 03:30-గంటలకు పుణె హడాప్సర్ నుంచి బయల్దేరి, లాతూర్‌రోడ్డు రాత్రి 9:30/35, బేగంపేట 02:09/10, సికింద్రాబాద్‌కు తెల్లవారుజామున 02:35/45, భువనగిరి 03:19/20, జనగాం 03:49/50, ఖాజీపేటకు ప్రతి బుధ, శని, సోమ వారాల్లో ఉదయం 6:45గంటలకు చేరుకుంటుంది.

వార్త

చక్కగా మాట్లాడదలుచుకున్నవారు ముందు చక్కగా వినడం నేర్చుకోవాలి.

-ఆర్.ఫోకాల్డ్

# మరుగుతున్న పశ్చిమాసియా!

ఒకపక్క రష్యా ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం మారణహోమం సృష్టిస్తుంటే ఇప్పుడు తాజాగా అకస్మికంగా ఎలాంటి సంకేతాలు లేకుండా ఇజ్రాయెల్, పాలస్తీనాలోని హమాస్ మధ్య శనివారం ప్రారంభమైన భీకరపోరు ఒక్కసారిగా యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపరిచింది. పశ్చిమాసియాలో ఈ యుద్ధం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాధినేతలు ఈ ఉగ్రదాడులను ముక్తకంఠంతో ఖండిస్తు న్నారు. ఇప్పటికే ఈ పోరులో వందలాదిమంది మృతి చెందగా వెలాదిమంది క్షతగాత్రులయ్యారు. శనివారం 'ఆపరేషన్ అక్సా స్ట్రామ్' పేరుతో ఇజ్రాయెల్‌పై దాదాపు ఏడువేల రాకెట్లతో అటు జల, వాయు ముప్పేటగా పాల స్తీనా మిలిటెంట్ల మెరుపు దాడులకు దిగగా ఇజ్రాయెల్ కూడా అందుకు దీటుగా 'ఆపరేషన్ స్వార్డ్స్ ఆఫ్ ఐరన్' పేరుకు దిగడంతో రక్తపు టేరులు పారుతున్నాయి. ఇజ్రాయెల్ పౌరుల యూదుల పర్వదినాలైన సిమాన్స్ టోరా, యామ్‌కిప్పురా హిబ్రూ షబ్బత్ వేడుకల్లో మునిగి ఉండగా హమాస్ ఉగ్రవాదులు ఒక్కసారిగా రాకెట్లతో విరుకుపడ్డారు. సముద్రమార్గం, గగనతలంతోపాటు సరిహద్దుల్లోని ఫెన్సింగ్‌ను ఎక్స్‌కలేటర్లతో కూల్చివేసి ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చారు. ఈదాడులు ఆదివారం కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు ఆరు వందల మందిపైగా మృతిచెందగా వేలాదిమంది క్షతగాత్రులయ్యారు. గాయపడ్డవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. పాలస్తీనా మిలిటెంట్లు ఎంతో పకడ్బందీగా తమ దాడులు గూర్చి ముందుగా ఏమాత్రం సమాచారం బయటకు పొక్కకుండా గట్టి పటిష్టమైన వ్యూహాన్ని పన్నడం అందరినీ ఆశ్చర్య పరుస్తున్నది. బి5 వంటి అధునాతమైన యుద్ధవిమానాలు, విధ్వంసకర క్షిపణులు, సుశిక్షిత బలగాలు, శక్తివంతమైన దేశంగా గుర్తింపు పొందిన ఇజ్రాయెల్ ఈ దాడిని పసిగట్టక పోవడం ఆశ్చర్యపరుస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రపంచంలోనే గుర్తింపుగల సాంకేతిక పరికరాలతో ఇంతో పటిష్టమైన గూఢచారి వ్యవస్థ ఆ దేశానికి ఉంది. అలాంటి దేశంపై చిన్న మిలిటెంట్ ముఠా ఇలా మెరుపుదాడి చేసి భీభత్సం సృష్టించడం కలవర పరుస్తున్నది. ఇజ్రాయెల్ సరిహద్దు మొత్తాన్ని అనుక్షణం వీక్షించేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కళ్లు కప్పి ఉగ్రవాదులు ఇజ్రాయెల్ చరిత్ర లోనే అతిపెద్ద చొరబాటుకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించినా, సరిహద్దుల్లోని ఫెన్సింగ్ తొలిగించినా నిఘావర్గాలు పసిగట్టకపోవడం అనేక విమర్శలకు గురిచేస్తున్నాయి. హమాస్ చేసిన మొదటి దాడి కాదిది. గతంలో ఎన్నోసార్లు దాడులకు పాల్పడింది. హమాస్‌కు దాదాపు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. లోపాయకారీగా ఎన్నో దేశాలు సహకరిస్తున్నాయి. హమాస్ (హర్కత్ అల్ ముఖావామా అల్ ఇస్లామియా) పాలస్తీనాలోని రెండు రాజకీయ పక్షాల్లో ఇది ఒకటిగా చెప్పవచ్చు. 1987లో వెస్ట్‌బ్యాంక్, గాజా తూర్పు జెరూసలేంలో ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీన ప్రాంతంలో జరిగిన మొదటి తిరుగుబాటు సమయంలో షేక్ అహ్మద్ యాసిన్ నేతృత్వంలో హమాస్ ఏర్పాటయింది. అప్పట్లో అది ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థకు అనుబంధ విభాగంగా ఉండేది. ఇజ్రాయెల్‌ను ధ్వంసం చేయాలని ఒకప్పటి పాలస్తీనాను పునరుద్ధరించి ఇస్లామిక్ సమాజాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు 1988 హమాస్ తన చార్టర్‌లో ప్రచురించింది. 1993లో పాలస్తీనా నేత యాసర్ ఆరాఫత్, అప్పటి ఇజ్రాయెల్ ప్రధాని ఇజ్జాక్ రాబిన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఓస్లో ఒప్పందం ప్రకారం వెస్ట్‌బ్యాంక్ గాజాల్లో పాలస్తీనా ఆధ్వర్యంలో పరిమిత స్వయంపాలన ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలికారు. కాని ఈ ఒప్పందాన్ని, స్వయంపాలనను హమాస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ ఒప్పందాన్ని అంగీకరించమని ఆందోళనలు, నిరసనలతో హింసా మార్గంవైపు అడుగులు వేసింది. అదే యేడాది మొట్టమొదటిసారిగా ఏప్రిల్‌లో ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అప్పటినుంచి ఎక్కడ వీలైతే అక్కడ అవకాశం దొరికినప్పుడల్లా దాడులకు పాల్పడుతూనే ఉంది. దీంతో అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించాయి. రెండువేల సంవత్సరంలో మరో తిరుగుబాటుకు హమాస్ నాయకత్వం వహించి ఉగ్ర దాడులకు పాల్పడింది. వందలాది ఇజ్రాయెల్ వాసులను బలితీసుకున్నది. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు షాలిత్‌ను హమాస్ కిడ్నాప్ చేసి, ఐదేళ్ల తరువాత వెయ్యిమంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టిన తరువాతకానీ విడిచిపెట్టలేదు. నిఘా విభాగాల కళ్లుగప్పి దేశంలోకి ప్రవేశించి దాడు లకు పాల్పడడం బహుశా ఇజ్రాయెల్ చరిత్రలో ఇదే మొదటి సారి కావచ్చు. దాడులనుంచి తేరుకుని తిరిగిఎదురుదాడులు చేసేసరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నోప్రాణాలు పోయాయి. ఈ పరిస్థితుల్లో ఆదేశానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 'తీవ్రవాదం ఎప్పటికీ సమర్థనీయం కాదని, తమ పౌరులను రక్షించుకొనే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, ఈ పరిస్థితిని ఎవరైనా అవకా శంగా తీసుకుంటే ఊరుకునేది లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉగ్రవాదం ఏరూపంలో ఎక్కడున్నా పజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే.

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు.




అంబేద్కర్

మనకున్న దురాభిప్రాయాన్ని పట్టుకొని వేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

దాదాపు సంవత్సరకాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్న వేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంతమంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలుచేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అనే పవిత్రపదానికి తూట్లు పొడుస్తున్నారు నేటితరం యువకులు. ముఖ్యంగా నవమోసాలు మోసి కనీ పెంచిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం జాలి, దయ లేకుండా వారివురిని వృద్ధాశ్రమాల పాలు చేస్తున్న కొంతంది సుపుత్రుల తీరు తెన్నులు ఏమాత్రం క్షమార్హం కానివి. నేటితరంయువత కళ్లుతెరచి జరుగుతున్న దారుణాలను చూసి చూడనట్లుగావ్యవహరించకుండా వారికష్టసుఖాలలో పాలు పంచుకుంటూ వారికిఉన్నంతలోఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి,ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడంజవాన్‌లపై, భూభాగంపైకానీ కయ్యానికి కాలు దువ్వుతుండడం ఎంతమాత్రం సహించేది లేదు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదని అందరికీ తెలుసు. అయితే దానిని పాటించడంలో మాత్రం తీవ్రనిర్లక్ష్యం చూపుతున్నారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లు ఉపయోగించడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలురోజురోజుకు అధికమవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా నాణ్యమైన హెల్మెట్లు ధరించాలి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం వహించరాదు. అనేక కారణాల వల్ల యేటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం బాధాకరం.

-పి.మహమ్మద్ రఫి, హైదరాబాద్

### ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం,ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవఅభివృద్ధికి జరిగేప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి.ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి.సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోతపోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్ శక్తితో యువత ముందుకు సాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది.

-డా. ఎం. ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

### ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలనుబట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షర్యాసులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలు అభివృద్ధి కుంటుపడుతుంది. కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి సేవచేయడానికి అవకాశం ఉంటుంది.అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

-ఆర్. రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షేమాభివృద్ధి రాజకీయలబ్ధికి కాకూడదు!

*అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు.*



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల హడావిడి మొదలైందని కాదు కానీ అభివృద్ధి సంక్షేమం అన్న ఎజెండాలతో అన్ని పార్టీలూ ఓటర్లను ఆకట్టుకోవడానికి మేనిఫెస్టోలు రూపొందించుకొని ఎన్నికలతో సంబంధం ఉన్న ప్రతివారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు యిహ మళ్లీ మొదలు పెట్టారు. కాంగ్రెస్‌పార్టీ స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వ పగ్గాలు చేపట్టి పంచవర్ష ప్రణాళికలతోపాటు రాజకీయ స్వాతంత్రం, ఆర్థిక స్వాతంత్రం కూడా దేశ ప్రజలకు సమకూర్చాలని ఆరాటపడ్డ మాటను ఎవరూ కాదనలేరు! నాగార్జున సాగర్‌లాంటి బృహత్తర కార్యక్రమాలూ,మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, రైల్వేలు, విమానాశ్రయాలు, మారిన్ ప్రాజెక్టులు (పోర్టులు, హార్బర్లు, డాక్స్ లాంటివి) బిల్డింగ్ ప్రాజెక్టులు (పేద, మధ్య తరగతి గృహసముదాయాలు) ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు (పవర్ ప్లాంట్స్, స్టీల్ ప్లాంట్స్, ఫర్టిలైజర్ ప్లాంట్స్ లాంటివి) పెద్దఎత్తున తలపెట్టి నిజమైన అభివృద్ధికి రాజబాటలను వేసింది. ఇతర రాజకీయ పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీ దేశాధికారాన్ని కోల్పోయిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమం మీద దృష్టిపెట్టి అవసరాలు తీర్చడానికి అట్టడుగు మైనార్టీ వర్గాల వారికి ఉచితంగా సంక్షేమ చర్యలు తలపెట్టాయి. దేశానికి కావల్సింది ప్రజలు సుఖసంతోషాలతో ఉండటం సామాజికాభివృద్ధితోపాటు, రాజకీయ ఎదుగుదల, ఆర్థికాభివృద్ధిని ప్రతి ఒక్కరూ సాధించడం, రాజ్యాంగం వెల్ఫేర్ స్టేట్ స్థాపించాలన్న మార్గదర్శక సూత్రాన్ని ఎంపిక చేసుకోవడానికి ముఖ్య కారణం కూడా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు సాధించుకోవాలనే! ప్రధానమంత్రి సెప్టెంబరు 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 50,700 కోట్ల రూపాయలు వెచ్చించే ప్రాజెక్టులకు నిర్మాణాలకు పునాదిరాళ్ల కార్యక్రమం పెట్టుకున్నది ఎన్నికల సందర్భంగానే. ఆ విధంగానైనా రాష్ట్రానికి మంచి జరిగితే ఎవరు కాదనగలరు? అయితే పునాదిరాళ్లను ఎన్నికల తర్వాత మర్చిపోతే ప్రజలు ఇలాంటి వాగ్దానాలను ఎన్నికల వాగ్దానాలుగానే గుర్తుపెట్టుకుంటారు. పదికొత్త పారిశ్రామిక ప్రాజెక్టులతోపాటు, కెమికల్ కాంప్లెక్స్ కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంలో ఒక భాగం. సెప్టెంబర్ 18న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు 'గ్యారంటీ కార్డు' ఎన్నికల హామీగా ప్రసాదించింది. మహిళలకు 2,500 రూపాయలు నెలసరి ఆర్థిక సహాయం,500 రూపాయలు చేసే గ్యాస్ సిలిండర్లు, ఐదు లక్షలు పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి, ఉచితంగా రాష్ట్రంలో మహిళలకు బస్సు ప్రయాణం, రూ.15వేలు యేదాదికి ప్రతిరైతుకు ఉచిత ఆర్థిక సహాయం, 200 యూనిట్ల కరెంట్ సహాయం, ప్రతిపేద గృహస్థుకూ, 10 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కవర్, ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రతి పేద విద్యార్థికీ (పెద్ద చదువుల నిమిత్తం)



ఉచితాలుగా ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. ఇలాంటివి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించి కాంగ్రెస్ ఎన్నికలు గెలిచింది కూడా. తెలంగాణలో నిన్నగాక మొన్న ప్రధానమంత్రి ఉచితాలు తన పర్యటనలో ప్రకటించడం కూడా ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలి. అభివృద్ధి అనేది నెమ్మదిగా కాలక్రమేణా సాధించుకొనే ప్రగతిని సూచిస్తే, ఉచితాలు ఎన్నికల సందర్భంలో ఓట్లను ఆకర్షించే ఆయుధంగా గుర్తించడానికి ప్రజలు మన దేశంలో అలవాటుపడ్డారు. అయితే ఈ మధ్య కాలంలో అభివృద్ధి పథకాలు, సంపద సృష్టి అన్ని రాష్ట్రాల్లోనూ కుంటుపడుతున్నది. జనాకర్షక పథకాలు లెక్కకు మించి లెక్కలోకి వస్తున్నాయి. అప్పు చేసి పప్పుకూడు రాజకీయ పార్టీలు తినిపిస్తున్నాయి. అని అందరూ అనుకుంటున్నారు. అయితే ఆ అప్పు తమ తలల మీదనే భవిష్యత్తులో పెనుభారంగా పడబోతున్నదన్న సంగతి తక్షణ సహాయం లభించిందనే సంతోషంతో లాభం పొందినవారు లెక్క చేయడం లేదు. అది వేరే సంగతి. ఆర్థికాభివృద్ధి సాధించాలనే విషయాన్ని తప్పుపట్టడానికి ఎవరూ సాహసించరు కానీ జనాకర్షక పథకాలు కాలగమనంలో ఎలాంటి ప్రగతిని సాధిస్తాయన్నది ఇంకా జవాబు దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. సంపద సృష్టికి అప్పులు చేసి ఆ సృష్టించిన సంపద ద్వారా అప్పుల బెడదను అధిగమించి, ప్రగతిని రాష్ట్రాభివృద్ధికి సాధించడం అందరూ హర్షిస్తారు. జనాకర్షక పథకాలు అంటే ఎక్కువగా 'ఉచితాలు'గా గుర్తింపబడుతున్న ఆర్థిక సహాయాలు, ఒక విధంగా దళారీ వ్యవస్థకు స్వస్తి పలికినమాట నిజం. నేరుగా ఉచితాలు పొందు వారి బ్యాంకుల్లోనే చాలావరకు డబ్బు చేరుతుండడం వలన కొన్ని లొసుగులు వున్నా వారి చేతికి ఆ సహాయం అందుతున్నదనే తృప్తి ప్రభుత్వాలకు కలగొచ్చు. అయితే ఆ సహాయాన్ని పొందిన వారు వారి అభివృద్ధికి వినియోగించుకుంటున్నారా– లేదా అనేది ఇంకా లోతుగా అధ్యయనం చేస్తేనే గాని తెలదు. చదువుకుంటున్న పిల్లల తల్లులకు విద్యకోసం నేరుగా చేసే సహాయం ఎంతవరకు సద్వినియోగపడుతున్నది? ఆవిధంగా కాకుండా పిల్లలు చదివే విద్యాసంస్థలకే నేరుగా ఆ డబ్బు అందచేస్తే కచ్చితంగా ఆ విద్యార్థులు విద్యకే ఉపయోగపడుతుంది కదా! తల్లులు తమకు పిల్లల విద్యకోసం అందే సహాయం అనేక కారణాలవల్ల వినియోగించుకోవడం లేదనేది ఈ మధ్య వినపడుతున్న విమర్శ. కేవలం ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి ప్రణాళికలను ఉపయోగించుకోవడం సరిగాదు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పు చేయక తప్పదు. ఆ అప్పు ఏవిధంగా తీర్చుకోవాలన్నది ఆ అప్పు చేసిన ప్రభుత్వాల బాధ్యతే అన్న నిబంధన విధించే అవకాశం రాజ్యాంగంలో లేదు. అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు. ●

# గ్రామాల స్వయం సమృద్ధి ద్వారానే దేశాభివృద్ధి

గడీల సుధాకర్‌రెడ్డి

ఒక ఆలోచన దాని ఆచరణ జీవితాలను అత్యున్నత స్థాయికి చేరుస్తుంది. సమిష్టి కృషి అభివృద్ధికి పునాదులు వేస్తుంది. రాచబాటలై రారాజులను చేస్తుంది. ఎవరో వచ్చి ఏదో చేసి మన బతుకులు బాగు చేస్తారనే బానిస మనస్తత్వాన్ని వదులుకోవడం నేటి రైతులకు నిరుద్యోగులకు అత్యావశ్యకం.అదీ దేశానికే వెన్నెముకలైన రైతులకు మరీ అవసరం. రైతులుస్వయం ఆలోచనలతో తమ వ్యవసాయం ద్వారా స్వయం సమృద్ధిసాధిస్తే దేశాభివృద్ధికి ఢోకా ఉండదు. మానవ సమాజం పురోగమిస్తోంది. ప్రతి అపజయం విజయానికి మెట్టుకావాలి. అనుభవం జీవితాలకు గుణపాఠంకావాలి. అప్పుడే సరైన వ్యవసాయం ద్వారా ప్రతి పల్లె ప్రగతి బాటలో పయనిస్తుంది. పట్టణ నగర జీవన వసతులతోపాటు ప్రకృతి సౌందర్య సొగసులు పల్లె ప్రజల జీవితాలను ఆనందమయం చేస్తాయి. అత్యద్భుతమైన మానవ సమాజ నిర్మాణానికి నాంది పలుకుతాయి. ఐకమత్యమే మహాబలం అనే సామెత ఊరకనే పుట్టలేదు. ఇప్పటి మూడున్నర దశాబ్దాలరైతుల ఆత్మహత్యలపరంపర విషాదానికి ప్రధాన కారణం గ్రామాలలోని రైతుల్లో ఐక్యతాభావన కొరవడడం, సమిష్టి కృషికి స్వస్తి పలకడం, తాము కంపెనీల వలలో చిక్కుకుని నిరంతరంగా చేస్తున్న స్వయం తప్పిదాల నుండి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోకపోవడమే కాకుండా పూర్తిస్థాయిలో పరాయీకరించబడిన బానిస మనస్తత్వాన్ని వదలకపోవడం, ప్రగతిశీల ఆలోచనారాహిత్యం మొదలగు అవలక్షణాలు గ్రామీణ వ్యవసాయ సంక్షోభానికి అతిపెద్ద కారణంగా చెప్పొచ్చు.బహుళజాతి కంపెనీల కుట్రలు కుతంత్రాలకు వ్యవసాయం బలిపీటమెక్కి ప్రజాజీవితం విషపూరిత ఆహారంతో రకరకాల కేన్సర్‌లాంటి అతిభయంకర రోగాలతో పటాపంచలవుతుంది. మానవ జీవనానికి మూలాధారమైన భూమిలో విచక్షణారహితంగా ఇంకా ఇతరత్రా అవాంఛనీయ రసాయన పదార్థాలను వాడి నిర్జీవం చేసి రైతులు అధిక పెట్టుబడి భారంతో ఆత్మహత్యల పాలవుతూ ఆరోగ్యకరమైన ఆహార సంక్షోభానికి కారణమవుతున్నారు.సరైన ఆలోచన చేస్తే అభివృద్ధికి సవాలక్ష మార్గాలు.ఆచరిస్తే అభివృద్ధి సుగమవుతుంది. పర్యావరణ, ప్రకృతిహిత వ్యవసాయానికి దారులు పడతాయి. నేటి, రాబోయే తరాల ఆరోగ్య జీవనాలకు మార్గ నిర్దేశనం చేసిన



వారవుతారు. గతం నుండి నేర్చుకొని, వర్ధమానంలో ఆచరిస్తూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.స్వయం తప్పిదాలకు స్వస్తి పలకాలి. అంకితభావంతో కూడిన నిరంతర సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమనే నగ్నసత్యాన్ని ఆధునిక రైతులు గ్రహించాలి. గ్రామగ్రామాన రైతులు వ్యవసాయాన్ని సమూల మార్పులతో రసాయనరహితంగా, స్థానిక విత్తనాలతో, పంటల వైవిధ్యంతో మోనోకల్చర్‌కు స్వస్తి పలకడం ద్వారా గ్రామాలు వ్యవసాయం ద్వారానే స్వయం సమృద్ధి సాధిస్తూ దేశాభివృద్ధికి పెద్ద పీట వేయవచ్చు. స్వయం సమృద్ధి సాధించిన గ్రామాల్లో అంకాపూర్ దేశంలోనే ప్రముఖమైనది. ఒకప్పుడు అన్ని గ్రామాల లాగే విత్తనాల పెట్టుబడులతో అప్పుల బాధలతో ఆత్మహత్యలు వెళ్లదీసిన చరిత్ర అంకాపూర్‌కూ ఉన్నది. కానీ ఆ రైతులు తాము చేస్తున్న స్వయం తప్పిదాలను గ్రహించారు. ఆత్మావలోకనంతో స్థానిక విత్తనాలతోనే సంక్షోభం గట్టెక్కొచ్చు అనే అభిప్రాయానికి వచ్చి ఎర్రజొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పసుపును విరివిగా మేలు రకంగా పండించడం మొదలు పెట్టారు. ఆ విత్తనాలకు స్థానికంగా, జిల్లావ్యాప్తంగా, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో డిమాండ్ పెరిగింది. కోట్ల రూపాయలు గడించింది. రైతులు ధనికులయ్యార్యరు. 35 సంవత్సరాల క్రితమే గ్రామాభివృద్ధి కమిటీతోపాటు ఇతర కమిటీలు వేసుకొని సమిష్టిగా ఐక్యతతో రాజకీయాలను పక్కన పెట్టి వ్యవసాయాభివృద్ధికి పునాదులు వేశారు. గ్రామాభివృద్ధి కమిటీ చర్యల ద్వారా లాభదాయక వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ నాటుకోళ్లనుపెంచడం మొదలు పెట్టారు. 32 విత్తనశుద్ధి కర్మాగారాలు అక్కడ నెలకొన్నాయి. ఏ రైతు బంధు పథకాలు, బీమాలు తమను వ్యవసాయ సంక్షోభం నుండి గట్టెక్కించలేవని, తమ పురోగమన ఆలోచనలే, గ్రామ రైతుల స్ఫూర్తిదాయక విధానాలే తమ అసలైన బంధులని గ్రహించాలి. ఇప్పుడున్న రాజకీయాల వలన ఇంకో వంద సంవత్సరాలైనా తాము అప్పుల బాధల నుండి గట్టెక్కలేమనిగ్రహించి తమ విత్తనాలకు తామే ధరలు నిర్ణయించుకునేలా, తాము ఏ పంటలు పండించాలో తామే నిర్ణయించుకుంటే గ్రామ స్వయం సమృద్ధిని సాధించడం ఖాయం. దేశం అభివృద్ధి చెందడం సులభం.పాలకులకు ఇసుమంత చిత్తశుద్ధిఉన్నా గ్రామ రైతుల స్ఫూర్తిని వాళ్ల వ్యవసాయ విధానాలను,వాళ్ల సమిష్టితత్వాన్ని, మహిళా రైతుల శ్రమతత్వాన్ని ముందుకు తీసుకెళ్తే యావద్దేశాన్నే స్వయం సమృద్ధిని సాధించేలా చేసి విదేశీ అప్పులనుండి బంధ విముక్తి గావించొచ్చు. మనమే ఇతర దేశాలకు రుణలివ్వొచ్చు. రాజకీయం వ్యాపారంకాదు. రాజకీయాలు ప్రజాసేవార్థమనే భావన ప్రతి ఆధునిక రాజకీయ నాయకుడిలో కలగాలి. ఆచరించాలి. ●

# ఆర్థిక స్థిరీకరణ కోసం ఉగ్రవాదాన్ని అరికట్టవలసిందే!

డాక్టర్ పి.ఎస్.చారి

భారతదేశం తన అంతర్గత భద్రత నిర్వహణలో అనేక రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో ఉగ్రవాదం ఒకటి. ఆధునిక కాలంలో "ఉగ్రవాదం" అనగా ఒక ప్రైవేట్ సమూహం మీడియా దృశ్యాన్ని సృష్టించే విధంగా అమాయక ప్రజలను చంపడం.నవంబర్ 2004లో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక ఉగ్రవాదాన్ని "పౌరులు లేదా పోరాటేతరులకు మరణం లేదా తీవ్రమైన శారీరక హానికలిగించే ఉద్దేశం,జనాభాను భయపెట్టడం లేదా ప్రభుత్వం లేదా అంతర్జాతీయ సంస్థను ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని బలవంతం చేసే చర్యగా అభివర్ణించింది. ఉగ్రవాదం దాని అన్ని రూపాలు దేశాల పౌరుల భద్రతకు, అంతర్జాతీయ స్థిరత్వం, శ్రేయస్సుకు ప్రత్యక్ష ముప్పును కలిగిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రవాద కార్యకలాపాలు, సరిహద్దు ఉగ్రవాద కార్యకలాపాలు, తిరుగుబాటు గ్రూపులు తీవ్రమవుతున్నాయి.ఉగ్రవాదం ఇప్పుడు ప్రపంచ స్థాయిలను సంతరించుకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థ, రవాణా, అధునాతన ఆయుధాలు,అనేక ఇతర మార్గాల రూపంలో అందుబాటులో ఉన్న హైటెక్ సౌకర్యాలను ఉపయోగించి టెర్రరిస్టు గ్రూపులు, సంస్థలు అనుసరించే పద్ధతులు ఆధునిక కమ్యూనికేషన్, టెక్నాలజీని ఉపయోగించుకుంటాయి. దీంతో వారు ఇష్టానుసారంగా దాడులు చేసి ప్రజల మధ్య భయాందోళనలు సృష్టించగలిగారు. భారతదేశంలో మతపరమైన రూపంలో ఉగ్రవాద కార్యకలాపాలు ఉన్నాయి. మతపరమైన ఉగ్రవాదం అనేది సమూహాలు లేదా వ్యక్తులు చేసే ఉగ్రవాదం, సిద్ధాంతాలు, విశ్వాసం, అభిప్రాయ వ్యవస్థను వ్యాప్తి చేయడం లేదా అమలు చేయాలనే ఆశతో శతాబ్దాలుగా తీవ్రవాద కార్యకలాపాలు ఉద్యమాలకు కారణమని చెప్పవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో దేశీయ, తీవ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఇది కాకుండా మతతత్వ, రాజకీయాలు, మత ఉద్యమాలు, రాజకీయ, మత నాయకుల బాధ్యతారహిత ప్రకటనలు, మానవ హక్కులు అతిక్రమించడం మొదలైనవి ఉగ్రవాదానికి కారణాలు. 1947 నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని 608 జిల్లాల్లో కనీసం 232 జిల్లాలు వివిధ తిరుగుబాటు, తీవ్రవాద ఉద్యమాల ద్వారా విభిన్న తీవ్రతలతో బాధపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో దాదాపు 800 ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయి. కొన్ని ప్రధాన తీవ్రవాద దాడులు గమనిస్తే మార్చి 12, 1993 వరుస 13 బాంబులు 257 మందిని చంపాయి. మార్చి 14, 2003 ములుండ్‌లో రైలులోబాంబు పేలడంతో 10 మంది మరణించారు. అక్టోబరు 29,2005 ఢిల్లీ బాంబు దాడులు, 2005 అయోధ్యలో రామజన్మభూమి దాడి, 2006 వారణాసి బాంబు దాడులు, జులై 11,2006 రైళ్లలో ఏడు బాంబుల శ్రేణి పేలింది. నవంబరు 26, 2008 నుంచి నవంబరు 29, 2008 వరకు సమన్వయంతో జరిగిన దాడుల్లో కనీసం 170 మంది మరణించారు. ఫిబ్రవరి 15, 2010 సిల్దా క్యాంప్ దాడిలో 28మంది మరణించారు. 13 జులై, 2011 ముంబై బాంబు పేలుళ్లలో 26 మంది మరణించారు. మార్చి 11, 2014 ఛత్తీస్‌గఢ్ దాడిలో 16 మంది మరణించారు.జూన్ 18, మార్చి 25 2019 జమ్మూ బస్టాండ్ గ్రెనేడ్ పేలుడులో ముగ్గురు మృతి, ఏప్రిల్ 20, 2023 పూంచ్–రాజౌరీ దాడిలో అయిదుగురు మృతి, 8 ఏప్రిల్ 2023 ఎలత్తూరు రైలు దహనంలో ముగ్గురు మృతి చెందారు. భారతదేశంలో ఉగ్రవాద సూచి 2002 నుంచి 2021 వరకు సగటున 7.65 పాయింట్లు, 2011లో ఆల్ టైమ్ గరిష్టస్థాయి 8.12 పాయింట్లు, 2004లో రికార్డు కనిష్టస్థాయి 7.22పాయింట్లకు చేరుకుంది. భారత తీవ్రవాద సూచిక–విలువలు, చారిత్రక డేటా చార్టులు–మే 2023న చివరిగా నవీకరించబడింది.హింసకు సంబంధించిన ఆర్థిక వ్యయంలో ప్రపంచంలోని 163 దేశాలలో భారత దేశం 102వ స్థానంలో ఉంది. ఈ వ్యయం భారతదేశ జిడిపిలో 5శాతం. తీవ్రవాదం ఆస్తి, జీవితాలను నేరుగా ఆర్థికంగా నాశనం చేయడం, మార్కెట్ అనిశ్చితి, జెనోఫోబియా, పర్యాటక నష్టం ద్వారా ఆర్థిక వ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థిక తీవ్రవాదం అనేదిదేశ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేస్తుంది. అయితే ఆర్థిక తీవ్రవాదం కూడా అస్పష్టంగా ఉండవచ్చు. ఆర్థిక ఆంక్షల పేరుతో మనం ఇప్పటికే ఎంతో మంది పౌరులను కోల్పోయాం. మన సాయుధ బలగాలపై ఖర్చుకాకుండా, కేవలం తిరుగుబాటును ఎదుర్కోవడానికి, సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మొత్తం ఏర్పాటును నిర్వహించడానికి, ఆర్థిక వ్యయం రూ.45,000 కోట్లు. తీవ్రవాదం లేదా తిరుగుబాటు వ్యతిరేక కార్యకలాపాల కారణంగా గత 15 యేళ్లలో బడ్జెట్ పెరుగుదల 26 రెట్లు పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మానవాళికి శత్రుత్వం కలిగించే థీసిస్‌కు కఠిన శిక్షలు విధించేందుకు ప్రత్యేక ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను రూపొందించడం అవసరమని భావించారు. అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (యుఎపిఎ) 1967,టెర్రరిస్ట్ అండ్ డిస్ట్రప్టివ్ యాక్టివిటీస్ నివారణ చట్టం(టిఎడిఎ) 1987,మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్,1999 (ఎంసిఒసిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం (పిఒటిఎ),2002,చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ సవరణచట్టం (యుఎపిఎ),2004 మొదలైన చట్టాలు తీసుకువచ్చారు. ఉదాహరణకు పంజాబ్‌లో ఉగ్రవాదులతో పోరాడడం ద్వారా దేశ భద్రత,సమగ్రతను రక్షించడానికి టాడా అమలు చేయబడినప్పటికీ, జాతీయ భద్రతకు ఎటువంటి ముప్పులేని ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లకు కూడా ఇది వర్తింపజేయబడింది.అనుమానాస్పద లావాదేవీలను నివేదించాలని కోరేచట్టాలు ఉగ్రవాదాన్ని నిరోధించడంలో సహాయపడతాయి.ఉగ్రవాదం ప్రపంచరూపాన్ని సంతరించుకున్నందున,ఉగ్రవాదదాడులను నిరోధించడంలో లేదా తగ్గించడంలో దేశాల మధ్య గూఢచార భాగస్వామ్యంకీలకం.తీవ్రవాద కంటెంట్‌పై ప్రపంచసహకారం అవసరం ఈ ప్రణాళికపై భారతదేశం సంతకం చేసింది. ఉగ్రవాద నిరోధక అధిపతులపై యుఎన్‌ఒ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ,భారతదేశం ఐదుపాయింట్లఫార్ములాను విస్తరించింది. సమయానుకూలమైన చర్య తీసుకోగల తెలివితేటల మార్పిడి, ప్రైవేట్‌రంగం సహకారంతో ఆధునిక కమ్యూనికేషన్ దుర్వియోగాన్ని నిరోధించడం,మెరుగైన సరిహద్దునియంత్రణల కోసం సామర్థ్యాలను పెంపొందించడం, సమాచారాన్ని పంచుకోవడం. ప్రయాణికుల కదలికకు సంబంధించి, గ్లోబల్ టెర్రర్‌తో పోరాడటానికి కౌంటర్–టెర్రర్ ఫోకల్‌పాయింట్ల హోదా అవసరం మొదలైన వాటిని సూచించింది.ప్రపంచ ఉగ్రవాదంపై పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి ప్రపంచకేంద్రంగా మారాలి. ఉగ్రవాద ముప్పును తటస్తం చేయడానికి భారతదేశం చురుకైన పాత్రపోషించాలి. ఉగ్రవాద గ్రూపులను కఠినంగా ఎదుర్కొనేందుకు ప్రపంచం చేతులు కలపాలి.భారత్ ప్రతిపాదించిన అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర సదస్సు (సిసిఐటి)ని ఆమోదించడం మంచి మొదటి అడుగు. ●

# ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ




ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన భవనం, హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో ధ్వంసమైన ఇళ్లు

## 400 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం: ఇజ్రాయెల్ సైన్యం

### రాకెట్ల దాడిని కొనసాగించిన హమాస్ మిలిటెంట్లు

### హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు, 600 దాటిన మృతులు

### ఎయిరిండియా విమానాల రద్దు

**టెల్‌అవీవ్, అక్టోబరు 8:** గాజాలో తలదాచుకున్న సుమారు400మంది హమాస్ ఉగ్రవాదులను మట్టు బెట్టామని, పదులసంఖ్యలో వారిని బందీలుగా పట్టుకున్నామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) ప్రకటిచింది. ఈ విషయమై ఐడిఎఫ్ అధికార ప్రతినిధి డానియేల్ హాగరి మాట్లాడుతూ హమాస్ ఉగ్రవాదుల కోసం పలు పట్టణాల్లో వేట కొనసాగుతోందని చెప్పారు. 'ఇప్పటి దాకా కిఫర్‌అజాలో దళాలు పోరాడుతున్నాయి. వేర్వేరు నగరాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అన్ని నగరాల్లో ఐడిఎఫ్ బలగాలు మోహరించాయి. ఐడిఎఫ్ లేని ఊరే లేదని' ఓ ఇజ్రాయెల్ పత్రికలో ఆయన వ్యాఖ్యానించారు.

రేర్ అడ్మిరల్ హాగరి చెప్పిన వివరాల ప్రకారం దళాలు తొలుత గాజా సరిహద్దు వెంబడి నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నాయి. అక్కడ దాడులను తగ్గించి, భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అలాగే ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకొని దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ ఉగ్రవాదులకు మధ్య కిఫర్ అజాలో భీకరపోరు కొనసాగుతోంది. ఈ ప్రాంతం గాజా సరిహద్దులో ఉంటుంది. దాంతో కనిపించిన ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టేందుకు ఐడిఎఫ్ ప్రయత్నిస్తోంది. ఆదివారం ఉదయం ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు హమాస్ ఉగ్రవాద సంస్థ ఇంటెలిజెన్స్ చీఫ్ నివాసం సమీపంలోని సైనిక కేంద్రాలను ఢీకొట్టాయని ఐడిఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన ఓ విడియోను ట్విట్టర్‌లో పోస్టు చేసింది. గాజా సరిహద్దు వెంట దాడులను కొనసాగిస్తామని వెల్లడించింది.

హమాస్ శనివారం నుంచి చేస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య ఆదివారం నాటికి 300 దాటింది. మరో 1864 మంది గాయపడినట్లు తెలిసింది. గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా పట్టుకున్నారని ఓ ఇజ్రాయెల్ పత్రిక పేర్కొన్నది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే హమాస్‌ను గట్టిగా హెచ్చరించారు. ఐడిఎఫ్ మొత్తం శక్తి సామర్థ్యాలను వినియోగించి దాడులను అణచివేస్తామని ఆయన తాజాగా ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'హమాస్ దళాలు ఈ ఉదయం ఇజ్రాయెల్ భూభాగాన్ని ఆక్రమించాయి. సెలవుదినం, షబ్బత్ రోజున అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నారు. మృతుల్లో పిల్లలు, వృద్ధులు ఉన్నారు. హమాస్ క్రూరమైన, దుష్ట యుద్ధాన్ని మొదలుపెట్టింది. ఈ యుద్ధంలో విజయం మాదే. ఇది మనందరికీ చాలా కష్టమైర రోజు' అని పోస్టు పెట్టారు. ఇజ్రాయెల్ పౌరులందరినీ హమాస్ హత్య చేయాలని చూస్తోందని నెతన్యాహు ధ్వజమెత్తారు. అది పిల్లలు, తల్లులు మంచాలపై నిద్రిస్తుండగానే వారిని హతమార్చిన శత్రువని అన్నారు. అంతేకాకుండా చిన్నారులు, యువతులు, బాలికలను హమాస్ అపహరిస్తోందని ఆరోపించారు. సరదాగా సెలవుల్ని గడిపేందుకు వెళ్లిన పిల్లలను,పౌరులను కొట్టి మరీ చంపుతున్నారని చెప్పారు. శనివారం ఇజ్రాయెల్‌లో జరిగిన ఘటనలు మరోసారిజరగకుండా చూసుకుంటానని ఆయన చెప్పారు.



**హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు.. ఇజ్రాయెల్‌లోన 600 పెరిగిన మృతుల సంఖ్య:** ఇజ్రాయెల్-పాలస్తీనా సంక్షోభం నేటికి రెండో రోజుకు చేరింది. శనివారం హమాస్ ఇస్లామిక్ గ్రూప్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంపై భారీగా రాకెట్ దాడులు చేపట్టడం తెలిసిందే. హమాస్ ప్రయోగించిన చాలా రాకెట్లు ఐరన్ డోమ్ వ్యవస్థను ఛేదించుకుని ఇజ్రాయెల్ భూభాగంపై విధ్వంసం సృష్టించాయి. దానికితోడు హమాస్ ఉగ్రవాదులు పారా గ్లైడర్ల సాయంతో ఇజ్రాయెల్ గడ్డపై దిగి విచక్షణ రహితంగా కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. చాలామంది ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. హమాస్ మారణకాండలో మృతి చెందిన వారిసంఖ్య 600కి పెరిగినట్లు ఇజ్రాయెల్ మీడియా సంస్థలను ఉటంకిస్తూ అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ పేర్కొంది. తాజాగా, ఈ సంక్షోభంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్‌కు లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా బహిరంగంగా మద్దతు ప్రకటించింది. 'మా చరిత్ర, మా తుపాకులు, మా రాకెట్లు.. మాకు సంబంధించిన ప్రతిదీ ఇక మీతోనే' అంటూ హిజ్బులా సీనియర్ ప్రముఖుడు హషీమ్ సఫిద్దీన్ పేర్కొన్నారు. పాలస్తీనా యోధులకు సంఘీభావం ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

**వారంరోజులపాటు ఎయిర్ ఇండియా విమానాలు రద్దు**

ఇజ్రాయెల్‌లో యుద్ధ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో.. భారత్ నుంచి అక్కడికి రాకపోకలు సాగించే విమానాలను వారంపాటు రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. 'ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా విమానాలను ఈ నెల 14 వరకు నిలిపే స్తున్నాం' అని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ తేదీల్లో టికెట్ కన్‌ఫర్మ్‌అయిన ప్రయాణికులకు అన్ని విధాలా తోడ్పాటు నందిస్తామని పేర్కొంది. శనివారం సైతం టెల్‌అవీవ్‌కు రాకపోకలు సాగించే విమానాలను ఎయిర్ ఇండియా రద్దుచేసింది. ఇదిలాఉండగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడులనుంచి తిరిగి తేరుకుని ఇజ్రాయెల్.. పాలస్తీనాలోని గాజాపై వైమానిక దాడులకు దిగింది.

**ఈజిప్టులో ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు..ముగ్గురు మృతి:** ఇజ్రాయెల్ దళాలకు హమాస్ ఉగ్రవాదులకు భీకరపోరు కొనసాగుతోంది. రెండువైపులా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఈజిప్టులోని ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు జరిగాయి. మధ్యధరా సమీపంలోని అలెగ్జాండ్రియా నగరంలో ఆదివారం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు అసువులు బాసారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం అలెగ్జాండ్రియా నగరంలో ఉన్న ఓ పర్యాటక కేంద్రంలో స్థానిక పోలీసు ఒకరు టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు పౌరులు, ఈజిప్టు వ్యక్తి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఈజిప్టు మీడియాకు వెల్లడించింది. అంతేకాకుండా, పాంపీస్ పిల్లర్‌సైట్ వద్ద జరిగిన మరొక దాడిలో ఓవ్యక్తి గాయపడినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రాంతాన్ని వెంటనే భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో ఓ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# హైదరాబాద్‌లో నకిలీ 'ఐఫోన్'ల జోరు!

## సెల్‌ఫోన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు, పెద్ద సంఖ్యలో ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి జప్తు



*టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పట్టుబడ్డ నకిలీ ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి*

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో నకిలీ వస్తువుల అమ్మకాలు ఆగడం లేదు. ఇప్పటికే ఆహార వస్తువులు మొదలుకుని సిగరెట్ల వరకు నకిలీ ఉత్పత్తులు పట్టుబడగా తాజాగా ఈ జాబితాలో ఏకంగా సెల్‌ఫోన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ఐ ఫోన్ కంపెని పేరిట నకిలీ ఫోన్లు కూడా చేరిపోయాయి. నగరంలోని అబిడ్స్, హిమాయత్‌నగర్‌లో గల నాలుగు సెల్‌ఫోన్ దుకాణాలలో నకిలీ ఐ ఫోన్లు అమ్ముతున్న వైనంపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దీని బండారం రట్టు చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు పెద్ద సంఖ్యలో నకిలీ ఐ ఫోన్లు, ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. దీనికి సం బంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో గల జై రాజేశ్వర్ మొబైల్ దుకాణం, న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం, టెలికం మొబైల్ దుకాణం, హిమాయత్ నగర్‌లోని ట్రినిటి మొబైల్ దుకాణంలో నకిలీ ఐ ఫోన్లతో పాటు వాటికి సంబంధించి న ఉపకరణాలను నకిలీవి అమ్ముతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా శనివారం సాయంత్రం ఈ నాలుగు దుకాణాలపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు అబిడ్స్, దోమల్‌గూడ పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా జై రా జేశ్వర్ మొబైల్ దుకాణం యజమాని భరత్ రాం (40) (ఇతనుండేది గౌలిగూడ కాగా స్వస్థలం రాజస్తాన్), న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం యజమాని పదం సి ంగ్ (25) (ఇతనుండేది ఆగాపురా కాగా ఇతని స్వస్థలం రాజస్తాన్), టెలికం మొబైల్ దుకాణం యజమాని విసారాం పురోహిత్ అలియాస్ విశాల్ (28) (ఇతనుండేది సుల్తాన్‌బజార్, స్వస్థలం రాజస్తాన్), ట్రినిటి మొబైల్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా వున్న శివ వరప్రసాద్ (21) (ఇతనుండేది మోండా మార్కెట్)లను అరెస్టు చేశారు. ఈ స ందర్భంగా నాలుగు మొబైల్ దుకాణాలలో 63 నకిలీ ఐ ఫోన్లతో పాటు పెద్ద సంఖ్యలో ఇతర ఉపకరణాలను జప్తు చేశారు. ఈ ఉపకరణాలన్నీ నకిలీవి కాగా ఇవన్నీ ఐ ఫోన్ కంపెనీకి చెందినవిగా తెలిపే విధంగా వాటి పై స్టిక్కర్లు అంటించారు. నకిలీ ఐ ఫోన్లు అమ్ముతూ దొరికిపోయిన వారిలో అబిడ్స్ పరిధిలో పట్టుబడ్డ భరత్ రాం, పదం సింగ్, విసారం పురోహిత్‌లతో పాటు ఇక్కడ లభించిన నకిలీ వస్తువులను అబిడ్స్ పోలీసులకు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించగా శివ వరప్రసాద్‌ను అతని దుకాణంలో లభించిన నకిలీ వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం దోమల్‌గూడ పోలీసులకు అప్పగించారు.

# సరైన మార్గంలో దూసుకు వెళ్తున్న 'ఆదిత్య'

## లాంగ్రేజియన్ పాయింట్‌కు చేరడానికి ప్రయాణం

**బెంగళూరు, అక్టోబర్8:** ఆదిత్య ఎల్1 మిషన్ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఆదివారం కీలక అప్‌డేట్‌ను అందించింది. అంతరిక్ష నౌక సక్రమంగానే పనిచేస్తుందని, సూర్యుడివైపు దూసుకుపోతుందని పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్ 1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. స్పేస్‌క్రాఫ్ట్‌లోని ఇంజిన్లను 16 సెకన్లపాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్‌ను నిర్వహించినట్లు పేర్కొంది. ఈ నెల 6న దిద్దుబాటు కార్యక్రమం జరిగిందని, ఈ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొంది. ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్‌లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తిచేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్‌లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య ఎల్ 1 అంతరిక్ష వాహకనౌక ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా ఆదిత్య ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. పిఎస్ఎల్‌సి 57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్ 1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఎపిలోని శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడివైపు బయలుదేరింది. దాదాపు 120 రోజులపాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్‌కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌరగాలులు, సౌరతుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.



# దేశంలో కరోనా తాజా కేసులు-43

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 43 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,328కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,925 మంది కోలుకోగా 369మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,707కి చేరగా, 80,23,040 మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 69,07,335కి చేరింది. అందులో 68,35,259 మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు.

# అమెరికా నిధులతోనే ఇజ్రాయెల్‌పై దాడి!: బైడెన్‌పై ట్రంప్ తీవ్ర ఆరోపణలు




**వాషింగ్టన్, అక్టోబర్8:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరోక్షంగా కారణమని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతోనే ఈ దాడులకు నిధులు అందడం అవమానకరమని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు బాధాకరం. బలమైన శక్తితో దాడులను తిప్పికొట్టే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతో ఈ దాడులకు నిధులు అందడం అవమానకరం. బైడెన్ యంత్రాంగం నుంచి బయటికి వచ్చిన పలు నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి అని ట్రంప్ ఆరోపించారు. అంతకుముందు రిపబ్లికన్ పార్టీ బైడెన్ యంత్రాంగంపై తీవ్ర ఆరోపణలుచేసింది. ఇరాన్‌కు అమెరికా గత నెలలో ఆరు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందించిందని, ఆ నిధులతోనే హమాస్‌కు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేసిందని ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ ఆండ్రూ బేట్స్ ఖండించారు. ఇరుపక్షాలు ఐక్యంగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన సమయంలో ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరం. అమెరికా ఇచ్చిన నిధులు ఆహారం, ఔషధాలు వంటి అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తారు అని ఆండ్రూ బేట్స్ స్పష్టం చేశారు. మరోవైపు హమాస్ ఉగ్రవాదులు వందమంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులను అపహరించినట్లు టెల్‌అవీవ్ తెలిపింది. హమాస్‌కు లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. అయితే ఈ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేపట్టడం లేదు

## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** కులగణనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మౌనం వహిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణనను ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించింది. కుల గణనను నిర్వహించేందుకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆ పార్టీ ఈ విధంగా స్పందించింది. భారత్ జోడో యాత్ర సమయంలో రాజస్థాన్‌లో అనేక వర్గాల ప్రజలతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఆసందర్భంగా కుల గణనను అక్కడి బిసి సంఘాలు ప్రధానంగా ప్రస్తావించాయి. వారి మాటలను రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా కులగణనను చేపట్టాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది స్వాగతించాల్సిన విషయం అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాంరమేశ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు ఒబిసిలకోసం విధానాలను రూపొందించేందుకు ఇది దోహదపడుతుందన్న జైరాంరమేష్ సామాజిక న్యాయం,జనాభా ప్రాతిపదికన వారికి హక్కులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. అయితే ఇటువంటి చర్యలను బిజెపి పాలిత ప్రభుత్వాలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. ప్రధానమంత్రి కూడా కులగణనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని జైరాం రమేష్ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. విపక్షాల కూటమి ఇండియా కూడా దీన్నే ప్రధాన ఎజెండాగా తీసుకుని ముందుకు వెళుతోంది. కులగణన చేపట్టి వాటి వివరాలను వెల్లడించడంలో బీహార్ ముందు వరుసలో నిలిచింది. తాజాగా ఆ వైపు అడుగులు వేస్తోన్న రాజస్థాన్ కులగణన చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసింది.



# మణిపూర్‌లో మంత్రి ఇంటిపై బాంబుదాడి, ఇద్దరు జవాన్లకు తీవ్రగాయాలు

**ఇంఫాల్, అక్టోబర్ 8:** బిజెపి పాలిత మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఇంకా కొనసాగుతున్నాయి. తాజాగా ఆ రాష్ట్రమంత్రి ఇంటిబయట బాంబు పేలింది. ఈ సంఘటనలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్, ఒక మహిళ గాయపడ్డారు. రాజధాని ఇంఫాల్‌లో ఈ సంఘటన జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు. బిజెపి ఎమ్మెల్యే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి యు మ్నం ఖేమ్‌చంద్ నివాసం వెలుపల గేటు వద్ద గ్రెనేడ్ వంటి బాంబు విసిరాడు. అది పేలడంతో అక్కడ సెక్యూరిటీగా ఉన్న సిఆర్పీఎఫ్‌జవాన్, స్థానిక మహిళ గాయపడ్డారు. కాగా, ఈ పేలుడు గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీ క్షిం చారు. మంత్రి ఇంటిబయట పేలుడు నేపథ్యంలో భద్రతను మరింత పెంచారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.



రాకెట్ నమూనాలతో షార్ వారి ప్రదర్శన

# రాకెట్ నమూనాలతో ఆకట్టుకున్న ఇస్రో ప్రదర్శనలు

## ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 ఆదివారం పలుచోట్ల కన్నులపండువగా కొనసాగాయి. సెలవు రోజు కావడంతో షార్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాలను భారీఎత్తున రూపొందించారు. ఈ నెల 4నుంచి జరుగుతున్న కార్యక్రమాలు ఆదివారం సాయంత్రానికి పలు చోట్ల ముగింపు దశకు చేరుకున్నాయి. ఏపీలోని విశాఖపట్నం, రాజమండ్రి, కర్నూలుతో పాటు తమిళనాడులోని తిరుచ్చిరాపల్లిలో ఆదివారం ముగింపు కార్యక్రమాల సందర్భంగా ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన రాకెట్ల నమూనాలతో ప్రదర్శనలు నిర్వహించారు. ఆయా చోట్ల ఇస్రోపై నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. దూరప్రాంతాల్లో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మళ్లీ తిరిగి షార్‌ను చేరుకుంటున్నారు. శ్రీహరికోటకు సమీపంలోని సూళ్లూరుపేట పట్టణంలో షార్ ఉద్యోగులు నివాసం ఉండే కాలనీల వారు పెద్దసంఖ్యలో పాల్గొని ఆదివారం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లలో, వివిధ భారీ వాహనాలలో రాకెట్ నమూనాలు స్థానికులను కూడా ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీహరికోటలో మరోసారి అంతరిక్ష పరిశోధనశాలలను తిలకించే అవకాశం కల్పించారు. మంగళవారం ముగింపురోజు ఆర్‌హెచ్ 200 రాకెట్ ప్రయోగంతో పాటు ముగింపు ఉత్సవాలు షార్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు.



# అఫ్ఘానిస్థాన్ భూకంపంలో 2000కు పెరిగిన మృతుల సంఖ్య

**కాబూల్, అక్టోబర్8:** అఫ్ఘానిస్థాన్ వరుస భూకంపాల్లో మృతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భూకంపధాటికి ఇప్పటివరకు రెండువేల మందికిపైగా మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు. హేరాట్ నగరంలో కేవలం గంట వ్యవధిలోనే వరుసగా ఏడు భూకంపాలు సంభవించాయి. పశ్చిమ అఫ్ఘాన్‌లో 6.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. భవనాలు కూలిపోవడంతో శిథిలాల కిందనలిగిపోయి ఇప్పటివరకు రెండువేల మందికి పైగా దుర్మరణం చెందారు. 402 మంది గాయపడ్డారు. కాగా, హేరాట్ నగరానికి వాయవ్య మూల 40కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉన్నట్లు అమెరికా జియాలాజికల్ సర్వే వెల్లడించింది. కాగా, అఫ్ఘాన్‌లో తరచూ ఏర్పడే భూకంపాల కారణంగా తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం ఏర్పడుతుంది. గత ఏడాది జనవరిలో ఏర్పడిన భారీ భూకంపం వల్ల వెయ్యిమంది మృతి చెందగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు.


పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# అతుక్కుపోయారు ....ఆనందించారు

**- క్రికెట్ వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియాపై ఇండియా గెలుపు - తొలుత పెదవి విరిచారు... కోహ్లీ రాహుల్ గెలిపించి చూపించారు**







ప్రభాతవార్త నరసాపురం : ఆస్ట్రేలియా జట్టును 200 పరుగులకే కట్టడి చేసిన ఇండియా బ్యాటింగ్ ప్రారంభించాక తొలుత 30 నిమిషాలు తడబడ్డారు .రోహిత్ శర్మతో పాటు 12 పరుగులకే మూడు వికెట్లు పడడంతో ఇండియా పని అయిపోయిందను కున్నారు. కానీ కోహ్లీ కె.ఎల్ రాహుల్ చూపించిన ఆట తీరు ఇండియన్ స్నే కాదు విశ్వ క్రికెట్ అభిమానులను చాలా చాలా ఆశ్చర్యపరిచింది. రాహుల్ కోహ్లీ పార్టనర్ షిప్ గెలుపును కైవసం చేసింది. చెన్నైలో జరిగిన ఈ పోటీలో ఇండియా తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియా పై విజయకేతనం ఎగురవేసింది. ఆదివారం కావడంతో క్రికెట్ అభిమానులు టీవీ లకు అతుక్కు పోయారు. ప్రారంభంలో నిరాశ పడ్డ అరగంట తర్వాత కుదుటపడి ఆనందించారు. వరల్డ్ కప్ తొలి పోటీలో ఇండియా గెలవడం అందరికీ ఆనందాన్ని నింపింది. అత్యంత క్లిష్టమైన పిచ్చి పై కోహ్లీ జట్టు గెలిచి తమ సత్తా చాటుకుంది. 6 వికెట్లు తేడాతో రాహుల్ వేసిన చివరి సిక్సర్ తో గెలుపు కైవసం అయింది ఓడిపోతారు అనుకున్నా గేమ్ కేవలం నలుగురితో విజయ సోపానాలను కేవలం చేసుకుంది కోహ్లీ చేస్తే రాహుల్ 97 పరుగులు చేశారు

# త్రుటిలో తప్పిన ప్రమాదం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఆదివారం సాయంత్రం ఏ గాలి లేకుండా అకస్మాత్తుగా నడిరోడ్డుపై పడింది. ఆదివారం మార్కెట్ ఆర్టీసీ బస్సు బయటకు వచ్చే ప్రదేశంలో ఒక్కసారిగా చెట్టు నేలకొరిగింది. ఆ సమయంలో ఆ సమయంలో ఏ విధమైన వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు ఆటో డ్రైవర్స్ స్పందించి వెంటనే చెట్టును పక్కకు తొలగించారు.

## ప్రధమ చికిత్స కేంద్రానికి ఉచిత మందులు అందజేత



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయ ప్రాణదాన్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రానికి తెనాలివాస్తవ్యులు ఏ వి సాంబశివరావు సహకారంతో ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సుమారు 2వేల మంది భక్తులకు అవసరమైన ఉచిత మందులను దేవస్థానం ప్రథమ చికిత్స కేంద్రానికి అందజేశారు.సహకరించిన దాతకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధ రావు, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి కాలినడక వచ్చిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు,డాక్టర్ దుర్గాప్రసాద్ వున్నారు.

## నాయకర్కు జనసేనలో మంచి గుర్తింపు
## మత్స్యకారుల్లో ఆనందహేల



ప్రభాతవార్త నరసాపురం : రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించబడిన బొమ్మిడి నాయకర్ ని సత్కరించి అభినందనలు నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించినందున నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కళాశాలకు ఇంటర్మీడియట్ మార్క్స్ మెమోలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఎస్డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023 మార్చి, మే నెలల్లో పరీక్షలు రాసి,ఉత్తీర్ణులైన విద్యార్థులకు సంబంధించిన మార్క్స్ మెమోలు కళాశాలకు వచ్చాయని, విద్యార్థులు వాటిని పొందాలని ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి కళాశాల కార్యాలయంలో మార్క్స్ మెమోలు పొందాలని సూచించారు.

## నేడు ఎస్ఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించనున్న సినీనటి నేహా శెట్టి



ప్రభాతవార్త–ఏలూరు : దేశంలోనే పేరొందిన తయారీదారుల నుండి నాణ్యమైన వస్త్రాలను కొనుగోలుదారులకు అందించేందుకు ఈ నెల 9వ తేదీ నుండి ఎస్ఆర్ షాపింగ్ మాల్ సంస్థ సిద్ధమవుతున్నట్లు సంస్థ డైరెక్టర్ చెప్పారు. ఆదివారం ఏలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా సుదీర్ఘమైన అనుభవంతో రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన వస్త్రాలను కొనుగోలుదారులకు అందించడంలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ సంస్థ పేరుగాంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 10 బ్రాంచ్ లు ప్రారంభించగా 11వ బ్రాంచ్ గా ఏలూరు నగరంలోని ఆర్ఆర్.పేట ప్రాంతంలో ప్రముఖ సినీ నటి నేహా శెట్టిచే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, మాజీ ఎంపీ మాగంటి బాబులు హాజరవుతుండగా విశిష్ట అతిథులుగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి, సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి, వైసిపి నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ లు హాజరవుతారని చెప్పారు. సువిశాలమైన విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఎస్ఆర్ షాపింగ్ మాల్ లో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే ధరలతో పాటు నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలకే అందించనునట్లు వివరించారు. అందువల్ల ఈ అవకాశాలను ఏలూరు నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు సద్వినియోగం చేసుకోవాలని ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి పూజారి, ఏ.శివ కేశవరెడ్డి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బాలు, బ్రాంచ్ మేనేజర్ శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ సభ్యుల నిరసన



అత్తిలి –అక్టోబర్ 8( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం, అత్తిలి మండల నాయకులు 26వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. తాతపూడి మారుతీరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 26వ రోజు నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ,అత్తిలి మండల నాయకులు కూడా పాల్గొని చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలియజేశారని అన్నారు.హొ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా ఇప్పటి వరకు సిఐడి అరెస్టు చేసిన తర్వాత కనీసం ఆధారాలు కూడా చూపలేకపోయారని అన్నారు. మరిన్ని కేసులు పెట్టి చంద్రబాబునాయుడు ని ఎన్నికల వరకు కూడా జైల్లో ఉంచాలని కుట్ర జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి కుట్రలను ప్రజలందరూ తిరస్కరిస్తున్నారని అన్నారు చంద్రబాబు నాయుడు ఎటువంటి అవినీతి చేయలేదని ఆయన అవినీతి చేశారంటే ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా నమ్మేటటువంటిహొ పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవా రామకృష్ణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, అత్తిలి మండల అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ,ఒమ్మి రాంబాబు,అల్లూరి ధనరాజు, చర్ల వీర వెంకట ప్రసాద్, మోదుకురి వెంకటరమణ, తామరపు నూకరాజు, చట్టాల పార్వతి, మరిశెట్టి శ్రీను, అడ్డాల సాయి బాబా, పేల గణపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోతులు మయంగా రహదారులు





చాట్రాయి, అక్టోబర్ 8 , ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో రహదారులు గోతులుమయంగా మారాయి. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితిలో గోతులు ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు మాత్రం కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నిత్యం గోతుల్లో పడి ఎంతోమంది ప్రమాదాలు గురవుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి నుండి నరసాపురం వెళ్లే రోడ్డులో జోడు మర్రులు వద్ద ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. నిత్యం వాహనాలు తిరిగే సమయంలో గోతుల్లో పడి రహదారిన వెళ్లే వారు పడుతున్న ఇబ్బందులు ఎన్ని కావని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చాట్రాయి నుండి చింతలపూడి వెళ్లే రోడ్డులో కూడా గోతులమయంగా తయారవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. అదేవిధంగా మండలంలో తుమ్మ గూడెం, చిత్తపూరు, సోమవరం, కోటపాడు చీపురుగూడెం, చిన్నంపేట చనుబండ, నరసింహారావు పాలెం తదితరు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారా అని ప్రజలు నిలదీస్తున్నారు. కనీసం తాత్కాలిక మరిమతులు కూడా చేయకుండా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని తోడు భారీ వాహనాలు కూడా నిత్యం అనుమతి లేకపోయినప్పటికీ తిరుగుతూ ఉండటంతో రోడ్లు మరింత అధ్వానంగా తయారవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి ఆర్ అండ్ బి రోడ్లు తాత్కాలిక మరమతులైన చేయించాలని పలువురు కోరుతున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన

### -ఇప్పటి వరకూ 10,84,722 మంది ఆరోగ్య వివరాల సర్వే
### -127 రకాల ఔషధాలు ఉచితంగా పంపిణీ



ప్రభాతవార్త–ఏలూరు : ప్రతి ఇంటి తలుపు తట్టి అందరికీ ఆరోగ్య సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం తో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏలూరు జిల్లాలో విశేష స్పందన లభిస్తోందనీ డియంహెచ్ వో డా.ఎస్.శర్మిష్ట తెలిపారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నేతృత్వంలో పటిష్ఠమైన కార్యాచరణతో అత్యంత సమర్థవంతంగా జెకెసి కార్యక్రమం ముందుకు సాగుతుంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సహకారం,వివిధ శాఖల సమన్వయ%శీ%తో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం గా నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలో ఆశా వర్కర్లు, ఏఎసీఎంలు ఇతర ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంతవరకు 10,84,722 మందిని సర్వే చేశారు. వారికి 1663514 రక్త పరీక్షలు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఇంతవరకు గ్రామీణ ప్రాంతాలలో 153, పట్టణ ప్రాంతాలలో 8 కలిపి మొత్తం 161 శిబిరాలు నిర్వ హించారు. ఈ శిబిరాలలో ఇంతవరకు 63,226 మందిని పరీక్షించగా అందులో 854 మందిని వివిధ ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. మరో 5,110 మందికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 127 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలరోజులకు సరిపడా ఔషధాలు ఇస్తున్నారు.

**–ఒక్కో పిహెచ్ సి పరిధిలో నాలుగు శిబిరాలు :–**

అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ యంత్రాంగం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తోంది. అర్బన్ పరిధిలో ఒక్కో యూపీహెచ్ సి పరిధిలో ఒక్కో శిబిరం నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే ఈ కార్యక్రమానికి వస్తున్న స్పందనచూసిన తర్వాత ఒక్కో పీహెచ్ సి పరిధిలో మూడునుంచి నాలుగు శిబిరాలు పెట్టాలని నిర్ణయించారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో కంటి వైద్యం కోసం వస్తున్నవారి సంఖ్య కూడా గణనీయంగా ఉండటంతో ప్రతివైద్య శిబిరంలోనూ నేత్ర వైద్యుడి సేవలను తప్పనిసరి చేశారు. వైద్య సేవల్లో ఎటువంటి లోటు రాకుండా ఉండేందుకు ప్రతి శిబిరాన్ని వైద్య సిబ్బందితో పాటు మండల అధికారులు, ఒకస్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షించాలా ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణ కోసం గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో శిబిరానికి రూ.30 వేలు, అర్బన్ ప్రాంతాలలో రూ.60 వేలు ప్రభుత్వం మంజూరు చేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పది డస్క్ లు ఏర్పాటు చేస్తున్నారు. ఒకటి హెల్ప్ డస్క్ కాగా, రెండోది రిజిస్ట్రేషన్ డస్క్ ఎంబీబీఎస్ వైద్యులు, స్పెషలిస్టులు, నేత్ర వైద్యులు, పరీక్షలు, మందులు, సర్వేలో పాల్గొనని వారికి బీపీ, షుగర్ చెక్ చేసేందుకు వేర్వేరు డస్క్ లను ఏర్పాటు చేశారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల కోసం జిల్లాలో వైద్యాధికారులు 120 మంది, గైనకాలజిస్టులు 28 మంది, జనరల్ మెడిసిన్ 19 మంది, పీడియాట్రిక్స్ 18 మంది, ఆర్థోపెడిక్స్ 32 మంది, జనరల్ సర్జరీ 16 మంది, సైకియాట్రీ 9 మంది, నేత్రవైద్యులు సర్జరీ 24 మంది, ఈఎన్ టి 11 మంది, చర్మ వైద్య నిపుణులు 12 మంది, పల్మొమ్నాలజీ 7 మంది, కమ్యూనిటీ మెడిసిన్ 5 మంది, డెంటిస్ట్ ఒకరు, రెస్పిరేటరీ మెడిసిన్ ఒకరిని నియమించినట్లు డిఎంహెచ్వో శర్మిష్టా వివరించారు.

# ఏపీజేఎంఏ జిల్లా అధ్యక్షులుగా సూర్య బ్రహ్మాజీ



ప్రభాత వార్త తణుకు నరసాపురం : తణుకు పట్టణంలో గమిని ఫంక్షన్ హాల్ ఏపీజేఎంఏ సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశానికి సభఅధ్యక్షులుగా గంధం సాంబశివరావు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రగతి రాజా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు చంద్రశేఖర రావు గారు విచ్చేశారు. ఆర్ ఐ ఓ మాట్లాడుతూ సభ్యులను, నూతన కమిటీని అభినందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి ఏపీ జిఎంఏ నూతన కార్యవర్గం గా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ ఘంటసాల బ్రహ్మాజీ (నరసాపురం), సెక్రటరీ వీవీఎస్ స్వామి (కొయ్యలగూడెం),ట్రెజరర్ .అవినాష్ సాయినాథ్ ఉపాధ్యక్షులుగా నాగబాబు (పెనుగొండ), జాయింట్ సెక్రటరీగా మోడ్రన్ చంటి (తాడేపల్లిగూడెం) ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా నూతన కమిటీని ఉద్దేశించి ప్రగతి రాజా మాట్లాడుతూ ఏపీ జిఎంఏ ఇంకా బలోపేతం కావాలని కళాశాల సమస్యలను పరిష్కరించే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. పాస్ట్ ప్రెసిడెంట్ సాంబశివరావు గారు మాట్లాడుతూ ప్రతి సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిడే సత్యనారాయణ , స్టేట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ శశి మేకా నరేంద్ర , జి సత్యనారాయణ అన్నపూర్ణ భాస్కర రామ్ గారు 56 కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్లు పాల్గొన్నారు

## బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలి : డిప్యూటీ సీఎం కొట్టు
### దేవీ నవరాత్రుల మహోత్సవ ఆహ్వాన శుభపత్రికలు విడుదల



తాడేపల్లిగూడెం,అక్టోబర్08,ప్రభాతవార్త :తాడేపల్లిగూడెం పుర ప్రజల ఇలవేల్పు, గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మ వారి దేవీ నవరాత్రుల మహోత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్నాయి. ఉత్సవాల ఆహ్వాన శుభ పత్రికలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ చేతులు మీదుగా ఆలయ ఉత్సవ కమిటీ ఆదివారం విడుదల చేసింది. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేవస్థానం ఛైర్మన్ కొట్టు రామాంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ వైభవోపేతంగా బలుసులమ్మ అమ్మ వారి దసరా మహోత్సవాలు జరగబోతున్నాయన్నారు. సామూహిక సరస్వతీ పూజ, కుంకుమ పూజలు జరుగుతాయన్నారు. గత ఏడాది అమ్మ వారికి వెండి కవచం చేయించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా వెండి వాకిలి, వెండి పీఠంతో కూడిన టేకు రథం, వెండి ఊయల వంటివి సమకూర్చడం జరుగుతుందన్నారు. అలాగే అమ్మ వారి తెప్పోత్సవానికి ప్రత్యేకంగా ఆలయ ప్రాంగణంలోనే పుష్కరణి నిర్మించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి, అమ్మ వారి సేవకు కమిటీ చేస్తున్న సమిష్టి కృషిని మంత్రి కొట్టు ప్రత్యేకంగా అభినందించారు. నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రతీ రోజు భక్తులకు అమ్మ వారి ప్రత్యేక దర్శనం ఉంటుందన్నారు. ప్రవచన మండపం, స్ట్రాంగ్ రూమ్, అమ్మ వారి నైవైద్యం తయారు చేసేందుకు ప్రత్యేక వంటశాల, యాగ శాల వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. బలుసులమ్మ అమ్మ వారి ఆలయ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలియజేసారు. పట్టణ ప్రజలకు ఇదొక వరం లాంటిదన్నారు. అమ్మ వారిని చూసి తరించడానికి రెండు కళ్లు సరిపోవన్నట్లుగా అమ్మ వారు దేదీప్యమానంగా దర్శనమిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరు అమ్మ వారిని దర్శించుకుని తరించి ఆశీర్వాదం పొంది ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అన్ని రకాలుగా వృద్ధిలోకి రావాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ముద్రించిన శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మ వారి దేవీ నవరాత్రుల మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికలు తో పాటు ఆలయ చరిత్రను తెలియజేస్తూ ముద్రించిన ప్రత్యేక పుస్తకాన్ని మంత్రి కొట్టు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కర్రి భాస్కరరావు, గుండుబోగుల నాగు, వట్టిపోలు రాము, పెదప్రోలు భాస్కర్, అప్పన రమేష్, నున్న రంగనాయకులు, వెలనాటి సత్తిబాబు, గుంటుబోయిన స్వామి, గార్లపాటి వీరకుమార్ తదితరులు పాల్గన్నారు.

## మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ ఇస్మాయిల్ మృతి బాధాకరం

### కుందుల సత్యనారాయణ

పెరవలి మండలం ప్రభాత వార్త : పెరవలి మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ షేక్ ఇస్మాయిల్ మృతి బాధాకరం మరియు తీరని లోటు అని నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ అన్నారు ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడిపల్లి గ్రామంలోని షేక్ ఇస్మాయిల్ స్వగృహం వద్ద ఇస్మాయిల్ కుటుంబ సభ్యులను కుందుల పరామర్శించారు షేక్ ఇస్మాయిల్ తండ్రి నడిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ వజురుద్దీన్ ను కలిసి వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఇస్మాయిల్ కుమారుడు బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న షంషీర్ ను ఓదార్చారు ఈ సందర్భంగా నడిపల్లి ఉపసర్పంచ్ అన్నం రెడ్డి రవీంద్ర



కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు ఇస్మాయిల్ సోదరుడు తానిషా మరియు కానూరు హైస్కూల్లో షేక్ ఇస్మాయిల్ తో కలిసి చదువుకున్న పదవ తరగతి 95-96 బ్యాచ్ క్లాస్మేట్లు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు.

## విష జ్వరంతో వ్యక్తి మృతి

చాట్రాయి, అక్టోబర్7, ప్రభాతవార్త : విష జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన చాట్రాయిలోశుక్రవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం చాట్రాయిలో సొసైటీ బజారులో కాలసాని పుల్లయ్య(47)కు గత నాలుగు రోజుల నుండి జ్వరం వస్తుండగా స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ తో వైద్యం చేయించుకుంటున్నాడు. అయితే జ్వరం తీవ్రత తగ్గకపోవడంతో నూజివీడు అమెరికన్ ఆసుపత్రికి తీసుకెళ్లగా శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబకులు చెప్పారు. పుల్లయ్యకు భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. జ్వరం మరణానికి కారణం అవుతుందని ఏనాడు అనుకోలేదని అంటూ కుటుంబీకులు బోరున వినిపిస్తున్నారు. చాట్రాయి మండలంలో జ్వరాలు అధికంగా చాలామంది ఆర్ఎంపీలు పైనే ఆధారపడి వైద్యం చేయించుకుంటున్నారు. దీంతో జ్వరం విష జ్వరంగా మారి మరణానికి కారణం అవుతుందని పలువురు అంటున్నారు.






ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం పాలకొల్లు ప్రభాతవార్త

## ఉనికిలి లో రోడ్లు సరిగాలేవు

అత్తిలి – అక్టోబర్ 8( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఉనికిలి గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు పాల్గొన్నారు. విడివాడ ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాల్ని ముందుకు తీసుకువెళ్లి పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలు తెలియజేశారు. ఉనికిలి గ్రామంలో రోడ్లు సరిగా లేవని, సరైన పారిశుద్ధం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా నిర్వహించట్లేదని అన్నారు. హరిజన పేట లో సామాజిక భవనం లేదని జనం వాపోయినట్లు తెలిపారు. అత్తిలి మండల అధ్యక్షులు దాసం ప్రసాద్, అత్తిలి మండల కమిటీ నాయకులు



అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు ఉనికిలి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మకౌశల్యోజన సద్వినియోగంచేసుకోండి

అత్తిలి –అక్టోబర్ 8(ప్రభాత వార్త): విశ్వకర్మకౌశల్యోజన పథకాన్నిసద్వినియోగంచేసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లావిశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు చైతన్యశ్రీనివాస్ కోరారు. అత్తిలిలో విశ్వబ్రాహ్మణకమ్యూనిటిహాల్ లో జిల్లాస్థాయి సమావేశంజరిగింది . పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల విభజన అంశంపై చర్చించారు. కేంద్రప్రభుత్వం అమలుపరుస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ప్రధానమంత్రి విశ్వకర్మకౌశల్ యోజన పథకంవిధివిధానాలపై చర్చించారు. జిల్లాప్రధానకార్యదర్శి అప్పలభక్తుల శివకేశవరావు(శివశ్రీ)మాట్లాడుతూ ప్రధానివిశ్వకర్మయోజన పథకంలో విశ్వబ్రాహ్మణసాంప్రదాయ వృత్తులవారు ఈపథకంలో నమోదుచేయించుకోవాలనికోరారు ఇదిపశ్చిమగోదావరి,నెల్లూరు ,చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వంపైలెట్ ప్రాజెక్ట్ గా అమలుచేస్తున్నట్లు తెలిపారు ఈపథకంక్రింద హస్తకళాకారులు నమోదుచేసుకుని ప్రభుత్వంవారిచ్చు నైపుణ్యశిక్షణ ,గుర్తింపుకార్డు, సర్టిఫికెట్టుతోపాటు శిక్షణాకాలంలో స్టయిఫండ్ 15 వేల టూల్ కిట్ అందిస్తారని తెలిపారు.అత్తిలి మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు పట్నాలవెంకటేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేశారు. పశ్చిమగోదావరిజిల్లాస్వర్ణకారసంఘం అధ్యక్షులు పట్నాలశేషగిరిరావు, జిల్లావిశ్వబ్రాహ్మణసంఘ వర్కింగ్ ప్రశిడెంట్ సూరవరపువెంకటాచార్యులు? వర్కింగ్ సెక్రటరి యండపల్లిపాండురంగాచార్యులు, అధికారప్రతినిధి వాసాభక్తుల మోహన్, కోశాధికారి ముంగడశివగణేష్ ,అత్తిలి మండలసంఘ ప్రధానకార్యదర్శి అనుపోజు అప్పలస్వామి, కోశాధికారిపట్నాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు

నరసాపురం ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హౌఅక్రమ అరెస్టును ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి (సేవ్ డెమోక్రసీ, సేవ్ ఆంధ్రప్రదేశ్ ) అంటూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా పట్టణం 29 వ వార్డు ప్రజలు ఆదివారం టిడిపి సీనియర్ నాయకురాలు గాడి శివగౌరి ఆధ్వర్యంలో స్థానిక 1 వ వార్డులో వేంచేసియున్న శ్రీ వీర భవాని అమ్మవారి ఆలయం వద్ద నారా చంద్రబాబు నాయుడు కి మంచి జరగాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం 29 వ వార్డు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రపతి, హౌరాష్ట్ర గవర్నర్ కు పోస్ట్ కార్డులు తపాలా ద్వారా పంపిహౌనిరసనహౌతెలిపారు.



## చింతలపూడిలో ముత్యాలమ్మ జాతర ఊరేగింపు

చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 8: కోలాటాల తో కొత్త కొత్త వేషధారణలతో ప్రారంభం అయినా చింతలపూడి వెలమ పేట ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు. చింతలపూడి పురవీధులలో ఊరేగింపులతో . పుర ప్రజలను ఆకట్టుకున్నాయి ఉదయం 11 గంటల నుంచి ప్రారంభించిన ఈ ఉత్సవాలు రాత్రి 10 గంటల వరకు జరుగుతాయి చూడటానికి ప్రజలు తాండోపతండాలుగా రోడ్డుపైకి వచ్చి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుంటారు ముత్యాలమ్మ జాతరను అందరూ ఒక పండుగలా చేసుకుంటారు



## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పెన్షనర్ల సమావేశం

తాడేపల్లిగూడెం,అక్టోబర్08,ప్రభాతవార్త : వ్యవసాయ మార్కెట్ కమిటీ పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ మహాజన సభ తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డులో జిల్లా అధ్యక్షులు పెన్మెత్స రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. తొలుత పీతల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. రామకృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లా సభ్యులదరూ ఐక్యంగా వుండి మన డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన సమస్య 010 హెడ్ ఆఫ్ అకౌంట్ లో పెన్షన్లు జమ అయ్యేలా కృషి చేస్తున్న రాష్ట్ర సంఘానికి సహకారం అందించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కన్వీనర్ తాళ్లపూడి గాంధీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు త్వరలో పరిష్కారం అవుతాయని, పోరాడి సాధించుకున్న ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 010 హెడ్ ఆఫ్ అకౌంట్ పై పెన్షన్లు అమయ్యేలా రాష్ట్ర సంఘం తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలియజేసారు. ఇంకా సమస్యలపై జిల్లా సలహాదారు కె.వి.భాస్కరరావు సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు పి.నాగేశ్వరరావు సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు చేసారు. యం.రాజారావు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి.ప్రకాశరావు, జి.రాజారావు, ఐ.పాండురంగారావు, నాగభూషణం తదితరులు ప్రసంగించారు. జిల్లా నలుమూలల నుండి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పెన్షనర్లు పాల్గన్నారు.



## 28 రోజులు నిరాహార దీక్షలు



ప్రభాతవార్త నరసాపురం : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా 28వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోతూరి రామరాజు ఆధ్వర్యం లో ముఖ్య అతిథిగా పోలీట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ పాల్గొన్నారు.నరసాపురం తెలుగుదేశం పార్టీ పట్టణనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్టు ను నిరసిస్తూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పట్టణ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, కోప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పాలూరు బాబ్జి, పొన్నాల నాగబాబు, రేవు పద్మారావు, ఆకుల భుజంగరావు, బసవని నాగమణి, శృంగారకలి శ్రీనివాసు, వీర ఆనంద్ కుమార్, పెంద్ర శ్రీనివాస్, తిరుమణి హేమంత్, దేశెట్టి సత్యనారాయణ, నండ రామకృష్ణ, శివ రంగ గణేష్, వేగి కుమార్, దొంగ రామకృష్ణ, అచ్చుతా తరామయ్య, జక్కం కాశి, తిరుమణి గోవిందరాజు, చనగల సింహాచలం, బొమ్మి రాజేశ్వరి, జక్కం దుర్గా నాగేశ్వరరావు, ఏ శ్రీనివాస్ నాయుడు, కెవి పాపారావు, కుంచె ఈశ్వరరావు, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమానికి రూ.50వేలు విరాళం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని సీతామహాలక్ష్మి వృద్ధాశ్రమ నిర్వహణకు బుట్టాయగూడెంకు చెందిన వర్జీనియా రైతు సంఘం నాయకుడు కరాటం వెంకటరెడ్డి నాయుడు ఆదివారం రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు వృద్ధాశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల సహాయంతో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి వెంకటరెడ్డి నాయుడు అందించిన విరాళం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. దాతలు ముందుకొచ్చి వృద్ధులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జయవరపు శేఖర్, వామిశెట్టి వెంకటేశ్వరరావు, గరికపాటి రవీంద్ర, వామిశెట్టి శివ, వామిశెట్టి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### 26వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను నిరసిస్తూ జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 26వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు.ఈ రోజు దీక్షల్లో కనికెళ్ళ శ్రీనివాస్, పరిమి శ్యామ్, పొన్నగంటి అనిల్, దండమూడి రమణ, పరిమి వెంకట్రావు, కొడవటి వెంకటేశ్వరరావు, పొన్నగంటి మహి, పరిమి రాము తదితరులు పాల్గొనగా, వారికి చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, గోరుముచ్చు గోపాల్ యాదవ్, జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య, పెనుమర్తి రామ్‌కుమార్, మండవ లక్ష్మణరావులు శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు.

### 'సీతారాంబాబు'కు సన్మానం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన కఠారి సీతారాంబాబును ఆదివారం జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎస్ఆర్ అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సీతారాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగంశెట్టి సత్తిరాజు, బి.ప్రసాద్‌రాజు (అనన్య డైరెక్టర్), మాజీ సర్పంచ్ బుద్ధాల సత్యనారాయణ, కొయ్య లీలాధర్‌రెడ్డి, అల్లం రాంబాబు, కళ్ళెం గంగరాజు, గూడపాటి ఆనంద్‌కుమార్, పీతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### శాస్త్రి కుటుంబాన్ని పరామర్శించిన ధర్మరాజు



నిడమర్రు, అక్టోబరు 8, ప్రభాతవార్త : ఉంగుటూరు గ్రామానికి చెందిన కొండూరి సోమన్న శాస్త్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఆదివారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. శాస్త్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జనసేన నాయకులు సూరత్తుల అయ్యప్ప, కొండూరి చంద్రశేఖర్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి రైతు సదస్సును జయప్రదం చేయండి



**నిడమర్రు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రైతు సమస్యలపై ఏలూరులో ఈ నెల 12, 13వ తేదిల్లో జిల్లా స్థాయిలో జరగనున్న రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి కోనా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం నిడమర్రు మండలం బువ్వనపల్లి, ఎనికేపల్లి, అడవికొలను గ్రామాల్లో రైతుసదస్సు కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని, క్వింటాకు రూ.500లు బోనస్ ప్రకటించాలని, ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగలేటి మోహన, కానూరు రాజు, నేతి వెంకన్న, కే.వెంకటేశ్వరరావు, వంటాకుల రామన్న తదితరులు పాల్గొన్నారు.

### అత్యాచారం కేసులో వ్యక్తికి రిమాండ్

వీరవాసరం ,ప్రభాతవార్త,అక్టోబర్ 8: మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఒక వ్యక్తికి రిమాండ్ విధించినట్లు స్థానిక ఎస్సై పి రమేష్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీ న వీరవాసరం గ్రామానికి చెందిన రాపాక సురేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక ఇంట్లో నిద్రిస్తూ ఉండగా రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి బాలికపై అత్యాచారం చేశాడని బాలిక అమ్మమ్మ ఫిర్యాదు చేసింది. ఈమేరకు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశామన్నారు. డిఎస్పి యు రవి ప్రకాష్, దిశా చట్టం డి.ఎస్.పి ఎన్ మురళీకృష్ణల ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేయడం జరిగిందని నిందితుడు సురేష్ ను భీమవరం కోర్టు లో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ రమేష్ తెలిపారు.

### ప్రజాసమస్యల పరిష్కారానికి జనసేన కృషి




**నిడమర్రు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలు పరిష్కారానికి జనసేన పార్టీ ముందుండి కృషి చేస్తుందని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆదివారం భీమడోలు మండలం భీమడోలు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులు మారాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కాలనీల్లో డ్రెయినేజీ, రోడ్లు మెరుగుపర్చలేకపోయారని విమర్శించారు. స్వచ్ఛమైన మంచినీరు ప్రజలకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల జనసేన అధ్యక్షుడు ప్రత్తి మదన్, ఉంగుటూరు మండల జనసేన అధ్యక్షుడు పంది రాంబాబు, వంగ రఘు, వెజ్జు రాంబాబు, సూరత్తుల అయ్యప్ప, నిమ్మకాయల గణ, తాటిమళ్ళ రామ్మూర్తి, భీమన దుర్గ పల్లివి, అజయ్, మద్దాల ఉమ, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

### శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శించుకున్న భక్తులు.

నిడదవోలు అక్టోబర్ 8 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులు దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారి ఆలయం భక్తులతో కటకట లాడింది. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం : 26,000/-. .అన్నదానం: 15,116/- ప్రసాదం వలన: 30,750/ - ఇతరటికెట్స్ :78,884/- మొత్తము. : 1,50,750/- ఆదాయం లభించినట్లు కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలమండలి సభ్యులు శ్రీ గాజుల రంగారావు, శ్రీ అయినీడి వెంకట కృష్ణ, శ్రీ రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, శ్రీ ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారు.

### పోలియో నిర్మూలనకు రూ.30, వేల విరాళం అందజేసిన విద్యుత్ ఉద్యోగులు

నిడదవోలు అక్టోబర్ 8 (ప్రభాతవార్త) : ప్రపంచవ్యాప్తంగా భయంకరంగా వ్యాపిస్తున్న పోలియో వ్యాధిని సంపూర్ణంగా నివారించి నిర్మూలించడం కోసం రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ చేస్తున్న కృషికి గాను రోటరీ సంస్థ పిలుపుమేరకు నిడదవోలు లోని విద్యుత్ ఉద్యోగులు 30 వేల రూపాయలు విరాళాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు కు అందజేశారు. పోలియో నిర్మూలనలో భాగస్వాములైన విద్యుత్ ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలియోపల్స్ చైర్మన్ కొత్తపల్లి నాగేశ్వరరావు గొన్నబత్తుల రామారావు, జి శివకుమార్, కాళ్ళ రాంబాబు, రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షియల్ చైర్మన్ గోపిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బుల్లితెర ప్రీమియర్ డేట్, టైం



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన హిట్ మూవీ వాల్తేరు వీరయ్య. బాబీ దర్శకత్వం వహించారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించింది.. బాక్సా ఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టుకుంది.. ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులకు కనువిందు చేయబోతోంది.. ఈ చిత్రం దసరా సందర్భంగా బుల్లితెరపై కన్పించనుంది.. అక్టోబర్ 24న సాయంత్రం 6 గంటలకు జెమినీ టివిలో ప్రసారం కాబోతోంది.. ఈ చిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. మాస్‌మహారాజా రవితేజ ,కేథరిన్ థెరిస్సా, ప్రకాష్‌రాజ్, జయం సింహా కీలకపాత్రల్లో అలరించిన సంగతి తెలిసిందే. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. మైత్రీమూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ




యంగ్ హీరో సుధీర్‌బాబు ప్రధానపాత్రలో నటించిన తాజా చిత్రం మామా మశ్చీంద్ర. ఈచిత్రానికి నటుడు, రైటర్ హర్షవర్ధన్ రచన, దర్శకత్వం వహించారు.. అక్టోబర్ 20 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుందని అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రకటించింది.. డిజిటల్ ఫ్లాట్‌ఫామ్ ఈ దసరా సీజన్‌కు కొన్ని చిత్రాలను విడుదల చేస్తోంది.. మామా మశ్చీంద్ర అందులో ఒకటిగా నిలిచింది.. సుధీర్‌బాబు నటించిన ఈచిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత ఇపుడు ఓటిటిలోకి రాబోతోంది. హర్షవర్ధన్, ఆలీరెజా, రాజీవ్ కనకాల, హరితేజ, అజయ్, మిర్చికిరణ్, తదితరులు నటించారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి , సృష్టిసెల్యులాయిడ్‌లపై ఈసినిమాను నిర్మించారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు.. ఈషారెబ్బా, మృణాళిని రవి హీరోయిన్లుగా నటించారు.

# ఫెయిల్యూర్ మూవీస్ నుంచే కొత్త విషయాలు నేర్చుకుంటా..

క్లాస్,మాస్ అనే తేడా లేకుండా అన్నివర్గాల ప్రేక్షకుల పల్స్ తెలిసిన దర్శకుడు మారుతి.. ఆయన సినిమాలు థియేటర్‌లో బెంచ్ టికెట్ నుంచి బాల్కనీ దాకా ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా ఉంటాయి. కమర్షియల్ సినిమాలు చేస్తూ ఆ కథల్లోన్ల ఏదో ఒక మంచి విషయాన్ని ప్రేక్షకులకు చెప్పటం మారుతి ప్రత్యేకత. ఈ రోజుల్లో బస్‌స్టాప్ సినిమాలతో యూత్‌ట్రెండ్ మళ్లీ తీసుకొచ్చారాయన.. డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించుకుని 5డీలో పిక్చరైజ్ చేసి సక్సెస్‌ఫుల్ సినిమా ఇవ్వొచ్చని ప్రూవ్ చేశారు.. ప్రేమకథా చిత్రమ్‌తో హారర్ కామెడీతో మారుతి ఒక ట్రెండ్ క్రియేట్ చేశారు. భలే భలే మగాడివోయ్ సినిమాతో ఇండస్ట్రీకి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించి



డైరెక్టర్‌గా మరో మెట్టు ఎదిగారు మారుతి. ఆయన సినిమాలు యావరేజ్‌గా ఆదరణ పొందినా డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్‌కు లాభాలు తెచ్చిపెడుతుంటాయి... హీరోలందరి ఫేవరేట్ డైరెక్టర్ మారుతి.. తన ఫెయిల్యూర్ మూవీస్ నుంచే నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటానని అందుకే కంటిన్యూ ఫ్లాప్స్ తనకెపుడూ రాలేదని చెబుతుంటారు.. తనే ఒక ప్రొడ్యూసర్ కావటంతో ప్రొడ్యూసర్ యాంగిల్‌లో అనుకున్న బడ్జెట్‌లోసినిమాలు చేయటం దర్శకుడిగా మారుతి ప్రొఫెషనలిజం చూపిస్తుంటుంది.. ప్రస్తుతం స్టార్ హీరో ప్రభాస్‌తో భారీ పాన్‌ఇండియా మూవీ రూపొందిస్తున్నారు.. ఇది ఆయన కెరీర్‌లో ఒక సెన్సేషనల్ మూవీ కాబోతోంది.. హీరో ప్రభాస్ ఇమేజ్‌కు తగినట్టు ఉంటూనే తన స్ట్రెంగ్త్ అయిన ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈసినిమా ఉంటుందని మారుతి చెప్పారు.. మంచి పాజిటివ్ వాతావరణంలో ప్రభాస్‌తో తన సినిమా ప్రోగ్రెస్ అవుతోందని మారుతి పేర్కొన్నారు.

# నేషనల్ సినిమా డే సందర్భంగా 'ద్రోహి'

సందీప్‌కుమార్, దీప్తి వర్మ జంటగా విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ద్రోహి.. గుడ్‌ఫెలో మీడియా సఫైరస్ మీడియా, వెడ్‌నెస్‌డే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై విజయ్ పెందుర్తి, శ్రీకాంత్‌రెడ్డి.డి సమర్పిస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ఆ రోజు నేషనల్ సినిమా డే సందర్భంగా యూనిట్ ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. అక్టోబర్13న మాత్రం మల్టీప్లెక్స్‌లో చూడాలని కోరారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో త్రిగుణ్ టీజర్‌ను విడుదలచేశారు.. అనంతరం ఆయన



మాట్లాడారు.. దర్శకుడు, హీరోకు కళ అంటే ప్రాణమని, ఈ టీం అంతా ప్రేమతో ఈ చిత్రం చేశారన్నారు. మంచి టైటిల్‌తో వస్తున్నారని, టీజర్ ఆసక్తికరంగా ఉందన్నారు. దర్శకుడి పనితీరు టీజర్‌లో కన్పించిందన్నారు. ఈచిత్రం తప్పకుండా హిట్ అవుతుందని అన్నారు. హీరో సందీప్ మాట్లాడుతూ, ద్రోహి టైటిల్ వినగానే వెంటనే ఓకే చేశానని తెలిపారు. అద్భుతమైన డ్రామాగా తెరకెక్కిందన్నారు.. క్రిమినల్ అనగానే క్రైమ్, థ్రిల్లర్ అనుకుంటామని, ఇందులో అన్ని అంశాలు ఉన్నాయన్నారు.. ఈనెల 13న ఈచిత్రం విడుదల అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ డెబా డాలీ, దర్శకుడు తదతరులు మాట్లాడారు.




# నరేష్‌కు టర్కీ గ్లోబల్ కల్చర్ అంబాసిడర్ గౌరవం...

ప్రముఖ సినీనటుడు డాక్టర్ నరేష్ విజయకృష్ణ చిత్ర పరిశ్రమలో తన 50 ఏళ్ల స్వర్ణోత్సవం సందర్భంగా టోకట్ నగరంలో హమ్మీ గ్రూప్ అండ్ టర్కీ సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిర్వహించిన ఇండో టర్కిస్ ఫెస్టివల్ ఆఫ్ కల్చర్స్ ఈవెంట్‌లో టోకట్ గవర్నర్,సెక్రటరీ జనరల్ చేతులమీదుగా ప్రపంచ సాంస్కృతిక రాయబారి (గ్లోబల్ కల్చర్ అంబాసిడర్) బిరుదు, గౌరవాన్ని



అందుకున్నారు.. నరేష్‌కు టర్కీ, అనేక ఇతర దేశాలతోమంచి దౌత్యనయ సంబంధాలు ఉన్నాయి.. నరేష్ యునైటెడ్ నేషన్స్‌లో వింగ్ అయిన యునిగోలో కౌన్సిల్ జనరల్‌గా క్రియాశీలకంగా ఉన్నారు.. సినిమా పరిశ్రమకు సేవ అందించటంలో భాగంగా ఆయన టర్కీ, ఇతర దేశాల్లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.. నటుడు శివబాలాజీ (మా కోశాధికారి), హీరో సుమన్, బాలీవుడ్ నుంచి చాలా మంది గాయకులు, మేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'భగవంత్ కేసరి' నుంచి అర్జున్ రాంపాల్ పరిచయం....

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లోరూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి.. చిత్రంతోనేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ అర్జున్ రాంపాల్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. అర్జున్ రాంపాల్‌ను రాహుల్ సంఘ్వీగా టెర్రిఫిక్ లుక్‌లో పరిచయం చేస్తూ మేకర్స్ ఆదివారం ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అర్జున్ రాంపాల్ డిజైనరీ వేర్‌లో సూపర్ స్టైలిష్‌గా కన్పిస్తున్న ప్పటికీ , తన ఇంటెన్స్ లుక్స్‌తో భయపెట్టారు. సింహాసనంపై కూర్చునన అర్జున్ రాంపాల్ రాయల్ వైబ్‌న క్రియేట్ చేశారు.. ట్రైలర్‌ను రివీల్ చేసే సమయానినకూడ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు.. ట్రైలర్‌ను సోమ వారం రాత్రి 8.16 గంటలకు విడుదల చేయనున్నారు.. సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.. బాలకృష్ణ సరసన, కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలీల కీలకపాత్రలో కన్పించ నుంది.. జాతీయ అవార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ టాలీవుడ్ లోకి అడుగుపెడు తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది.






# వరల్డ్ కప్ మ్యాచ్‌లో 'టైగర్ నాగేశ్వరరావు'

ప్రపంచ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఆదివారంటీమిండియా ఆస్ట్రేలియా జట్టుతో చెన్నై మైదానం వేదికగాజరిగిన మ్యాచ్‌లో తెలుగు క్రికెట్ లైవ్‌షోలో 'టైగర్ నాగేశ్వరరావు'- మాస్ మహారాజా రవితేజ ఒకింత సందడి చేశారు.. తన ఎనర్జీతో ఆయన ఊపుతెప్పించారు.. వ్యాఖ్యాలతో కలిసి ఆయన కామెంటరీ ఇచ్చారు. క్రికెట్ అభిమానులతోనూ రవితేజ ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెటర్స్ సిరాజ్, కోహ్లీ అంటే ఇష్టమని రవితేజ పేర్కొనానరు. కోహ్లీలోఉండే అగ్రెషన్, యాటిట్యూడ్, లుక్ తనకెంతో ఇష్టమని రవితేజ కామెంట్ చేశారు. ఆయనలోమంచి కాన్ఫిడెన్స్ కన్పిస్తుందని అన్నారు.

# చేగువేరా వర్థంతి సందర్భంగా 'చే' టీజర్



తెరపై మరో బయోపిక్ రాబోతోంది.. క్యూబా పోరాట యోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'చే'.. క్యూబా తర్వాత ప్రపంచంలో తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న చేగువేరా బయోపిక్ ఇది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ. దర్శకత్వం వహిస్తున్నారు.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈమూవీలో లావణ్య సమీరా, పూల సిద్ధేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో సినిమా సెన్సార్‌కు వెళ్లనుంది..ఇటీవల చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 9న చేగువేరా వర్థంతి సందర్భంగా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది. అనంతరం హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ, విప్లవవీరుడు , యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తీయటం చాలా గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. ఆయనచేసిన పోరాటాలు, త్యాగాలు ఈచిత్రంలో తీశామన్నారు. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.. ఫస్ట్‌కాపీరెడీ అయ్యిందని, నవంబర్‌లో మా చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు.

# 'తెలుగింటి సంస్కృతి' వీడియో

పెళ్లాం ఊరెళితే,,ఇంద్ర వంటి చిత్రాల ఫేమ్, నటి ప్రశాంతి హారతి కూతురు తాన్య హారతి నటించిన వీడియో ఆల్బమ్.. 'తెలుగింటి సంస్కృతి'.. మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటూ సూపర్బ్ సక్సెస్ అందుకుంది.. ఈమ్యూజిక్ వీడియోకు ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య కాన్సెప్ట్ తయారుచేసిరూపొందించారు. తెలుగింటి సంస్కృతిలో కిరణ్ గుడిపూడి మరో లీడ్‌రోల్ చేశారు..



దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు రిలీజ్ చేసిన ఈ మ్యూజిక్ వీడియో వన్ మిలియన్‌కు పైగా వ్యూస్‌తో మంచి సక్సెస్ అందుకుంది... తెలుగింటి సంస్కృతి మ్యూజిక్ వీడియో సక్సెస్ తమ టీమ్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఆడియెన్స్ నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందని, మ్యూజిక్ వీడియో టీం తెలిపింది.. ఈ మ్యూజిక్ వీడియోకు రాధాకృష్ణ హారతినిర్మాతా వ్యవహరించారు.. మురళీ రుద్ర అన్వేష్ మామిళ్లపల్లి, ఆనంద్ పవన్‌నాయకుడు ఎడిటర్స్ కాగా, ఎస్‌ఎ ఖుద్దూస్ సంగీతం అందించారు. ఈ ఆల్బమ్‌ను ప్రముఖ నేపథ్య గాయని శ్రీనిధి ఆలపించారు.

# బన్నీ అపుడే చెప్పారు...

అల్లు అర్జున్ తాజాచిత్రం పుష్ప2 శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోందనే సంగతి తెలిసిందే.. ఈ చిత్రం కోసం ప్రేక్షకులు,అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. మరో విశేషం ఏంటంటే ఈచిత్రంలో జాతీయ ఉత్తమ నటి ప్రియమణి కూడ నటింబోతున్నారనే టాక్ విన్పించింది.. ఇందులో ఆమె ఓ కీలక పాత్ర పోషిస్తున్న విజయ్ సేతుపతి భార్య పాత్రలో నటిస్తున్నట్టు కూడ రూమర్లు విన్పించాయి.. కాగా తాజాగా పుష్ప2 సినిమాలో తాను నటిస్తున్నట్టు వస్తున్న టాక్‌పై ప్రియమణి స్పందించారు. తాను ఇందులో నటించటం లేదని, అవకాశం వస్తే.. కచ్చితంగా చేస్తానని పేర్కొన్నారామె. అల్లు అర్జున్‌తో ఇప్పటి వరకు నటించకపోవటం బాధగా ఉందని, అయతే ఏదో ఒక రోజు కచ్చితంగా కలిసి నటించే చాన్స్ వస్తుందని అల్లు అర్జున తనతో చెప్పారన్నారు. పుష్ప2 చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు.



# చర్మానికి డీటాక్సింగ్ అవసరం



**ఇప్పుడు స్కిన్ కేర్ రొటీన్ సాధారణమైపోయింది. ఒకదాని తర్వాత ఒకటి బోలెడు ఉత్పత్తులు రాస్తున్నా ఒక్కోసారి ఏదో ఒక సమస్య! అని దూరమవ్వాలంటే చర్మానికి డీటాక్సింగ్ కావాలంటున్నారు నిపుణులు.**

దీన్నే స్కిన్ ఫాస్టింగ్‌గా కూడా చెప్పొచ్చు. పూజ, డైటింగ్ పేరుతో అప్పుడప్పుడూ ఉపవాసం ఉంటాం కదా! చర్మం విషయంలోనూ అదే చెయ్యాలి. అంటే ముఖం కడిగాక కొద్ది గంటలపాటు దానికి ఏ ఉత్పత్తీ రాయకుండా అలా వదిలేయడమన్న మాట. దీంతో స్కిన్‌కి తనను తాను రిపేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

- చర్మ సమస్య అనుకోండి.. ఏం చేస్తాం? స్నేహితుల సలహా అడుగుతాం, అవునా! సలహా తీసుకున్నారు సరే. కానీ.. ఇద్దరిదీ ఒకే చర్మతీరు కాకపోతే? సమస్య తగ్గకపోగా పెద్దదవొచ్చు. ఈ విధానంలో చర్మం ఊపిరి పీల్చుకున్నట్లుగా అవడమే కాదు సహజ నూనెలు ఉత్పత్తి చేస్తుంది. దీంతో మీ చర్మతీరేదో తెలుస్తుంది. దానికి అనుగుణంగా తీసుకునే చర్యలు లాభిస్తాయి.
- మీరు వాడే ఉత్పత్తులు సరిగా పనిచేస్తున్నాయో లేదోతెలుసుకోవడానికీ ఇది ఉత్తమ మార్గం. స్కిన్ ఫాస్టింగ్ తర్వాతా చర్మం ఆరోగ్యంగా కనిపిస్తోందంటే ఆ ఉత్పత్తులను కొనసాగించొచ్చు. లేదంటే మారుచ్కోవచ్చు.
- బాగా పొడి, సున్నిత చర్మం, యాక్నే వంటి సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని ప్రయత్నించకపోవడమే మంచిది. వాళ్ల క్రీములను తప్పనిసరిగా కొనసాగించాలి. ఈ పద్ధతిని రాత్రిపూట లేదా ఇంట్లో ఉన్న సమయంలోనే పాటించాలి. సన్‌స్క్రీన్ వంటివి లేకుండా ఎండలోకి వెళితే చర్మం దెబ్బతింటుంది. ❑

# ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో..



**ప్రారంభించి ఏడేళ్లు దాటినా సిబ్బంది నియామకం లేదు. పనిచేసేవారంతా తాత్కాలికంగా వచ్చిన వారే! ఏ సమయంలో ఎక్కడ ఉంటారో వాళ్లకే తెలియదు. అలాంటి ఆరోగ్య కేంద్రం వైపు వచ్చేవారే అరుదు, ఇక సాధారణ ప్రసవాలు చేస్తామంటే నమ్మే దెవరు? అలాంటి నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను మార్చారు ముక్కాల కవిత.**

కవితది ఖమ్మం జిల్లా చిన్నప్పటి నుంచీ చదువంటే ఇష్టం ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో నర్సింగ్ ఎంచుకున్నారు. అది పూర్తి అయిన వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరారు. మంచి జీతం, ఇష్టమైన కొలువు. ఇవేవీ ఆకుకు సంతృప్తినివ్వలేదు. గ్రామాల్లోకి వెళ్ళాలి. అక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ఆమె కోరిక. అందుకే ఉద్యోగం వదిలేశారు. తాత్కాలిక సిబ్బందిగా కుమురంభీం జిల్లాలోని గిన్నెదరి గ్రామంలో స్టాఫ్ నర్సుగా చేరారు. ఆరేళ్లకు పైగా అక్కడ సేవలందించి రోగులకు డాక్టరమ్మ అయ్యారు కవిత. కుటుంబం కోసం మధ్యలో కొన్నాళ్ల విరామం తీసుకున్నారు. భర్త విశ్వేశ్వరరెడ్డి డీఎమ్‌హెచ్‌ఓ ఉద్యోగి. విరామం తర్వాత నరునసగా తన ప్రయాణాన్ని మళ్లీ మొదలు పెట్టాలనుకున్నారు. పరీక్షలు రాసి పాసై, మంచిర్యాల కుందారం పిహెచ్‌సిలో ఉద్యోగం సంపాదించారు. తర్వాత నస్పూర్ పిహెచ్‌సికి బదిలీ అయ్యారు.

ఇక్కడికి వచ్చిన కొత్తల్లో రక్తపరీక్షలు చేయించుకోవడానికి జ్వరానికి , దగ్గుకి మందులు అడగడానికి మాత్రమే రోగులు వచ్చేవారు. ప్రసవాలు చేస్తామంటే అమ్మో ఇక్కడా? అంటు భయపడ్డారు అంటారామె. ఆలోచిస్తూ కూర్చొని ఉంటే లాభం లేదని ఆశావర్కర్ల సాయంతో గ్రామాల్లోకి వెళ్లడం మొదలుపెట్టారు. గర్భిణులు, వాళ్ల కుటుంబాలతో మాట్లాడి చికిత్స కోసం పిహెచ్‌సికి రావాలని కోరేవారు. వచ్చిన వారితో స్నేహంగా మెలిగి, వారి ఫోన్ నంబర్లు తీసుకునేవారు. వాళ్లతో రోజూ మాట్లాడుతూ సాధారణ ప్రసవం చేయించుకోవాలని చెపేవారు. ఇలా ఆరు నెలల్లో వంద ప్రసవాలు చేసి ప్రభుత్వ విప్ నుంచి ఉత్తమ నర్సు పురస్కారాన్ని అందుకున్నారు.



**అర్ధరాత్రైనా అందుబాటులోకి...** పిహెచ్‌డి పనివేళలు ఉదయం 9 నుంచి 4గం.ల వరకే అయినా అవసరమైతే రాత్రి వేళల్లోనూ వచ్చి ప్రసవాలు చేసిన సందర్భాలు అనేకం ఈమె చికిత్స అందించే విధానాన్ని మెచ్చి పలువురు బాలింతల కుటుంబసభ్యులు ఆమెకు బహుమతులు ఇచ్చినా సున్నితంగా తిరస్కరించేవారు. తీసుకోవాల్సిందే తప్పదంటూ ఒత్తిడి తెస్తే ఆరోగ్యకేంద్రానికి కావాల్సిన వస్తువులను ఇవ్వవలసినదిగా కోరుతున్న అనే ఈమె సేవలు ప్రశంసనీయమే కదా. ❑

### చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# వికారంగా అనిపిస్తోందా ?



**గర్భం దాల్చిన మొదటి నెల నుంచే 'అమ్మ'కు కష్టాలు మొదలు. హార్మోనుల్లో మార్పులు చికాకు కలిగిస్తోంటే.. వాంతులు, వికారం నీరసం పరుస్తాయి. ప్రతి చిన్న వాసనా కడుపులో తిప్పేస్తు న్నట్లు చేస్తుంది. ఈ సమస్య తొలి నెలల్లో మరీ ఎక్కువ. దీన్నుంచి తప్పించుకోవాలా..**

**చిట్కాలివిగో!**

ఉదయాన్నే చిన్నగ్లాసు నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తీసుకోండి.. ఉపశమనంగా ఉంటుంది. ఎక్కడికి వెళుతున్నా నిమ్మకాయనో, దాంతో చేసిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కర్చీఫ్‌పై వేసుకొనో తీసుకెళ్లండి. వికారంగా అనిపించినప్పుడల్లా వాసన చూస్తే సరి. సమస్య దూరమవుతుంది.

- ఇలాంటి సమయాల్లో బిస్కెట్లు దగ్గర ఉంచుకోవాలట. కడుపులో తిప్పినట్లుగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి. నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ! బలవంగా అనిపించిన ప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి.
- నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ ! బలవంతంగా తాగితేనేమో వెంటనే బయటికి వచ్చేస్తుంటాయి. అలాంట ప్పుడు. ఒకేసారి తాగొద్దు. గుర్తుంచు కొని మరీ కొద్దికొద్దిగా తాగాలి. అప్పుడే శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. నీటిలో పండ్ల ముక్కలు వేసుకుని తాగొచ్చు. మజ్జిగ, జ్యూసులు తీసుకున్నా మంచిదే.
- విటమిన్ బి6 ఈ సమస్యను దూరం చేయగలదు. అరటి పండ్లు, చేప, అవకాడో, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, నట్స్ లో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చు కుంటే సరి. చిన్న అల్లం ముక్కను బుగ్గన ఉంచు కోండి. లేదూ ఉదయాన్నే స్పూను అల్లం రసంలో తేనె కలిపి తీసుకున్నా, అల్లం టీ తాగినా ప్రయోజనం ఉంటుంది.
- ఎక్కువ నూనె, కారం ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. మూడు పూటల లెక్కన కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. ❑

# అందమైన గోటాపట్టీలు







చీరకి, డ్రస్సులకి అదనపు అందాన్ని తెచ్చే గోటాపట్టీ గురించి తెలుసుగా! ఇప్పుడీ గోటాతో చీర అంచులనే కాదు.. మెరిసిపోయే ఉంగరాలని, నుదుటికి అలంకరించుకునే మాంగ్‌టిక్కాలనీ, చేతి పర్సులనీ చేస్తున్నారు. తేలిగ్గా ఉండే ఈ నగలని ఓ చూపుర చూడండి.













# వేపతో అందం,ఆరోగ్యం

మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.



**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి



నీటిలో గుజ్జులా మారే వరకు మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.


**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.



**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లలన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

# తులసీపత్ర వ్రతం



వస్తు సేకరణ ప్రమాదకరమని చెబుతుండే వారు రమణ మహర్షి. అనేక సందర్భాల్లో ఆచరించి చూపారు. కూడా ఒకసారి ఓ భక్తుడు వెండి కప్పులు, కంచాలు ఇస్తే, ఆయన వెనక్కి పంపించేసి నొచ్చుకో వద్దని చెప్పారు. పక్కనున్న శిష్యుడితో 'మన కప్పులున్నాయి కదా'! అంటూ నవ్వి, కొద్ది దూరంలో ఉన్న కొబ్బరి చిప్పల్ని చూసి తల పంకించారు. అవే వారి కప్పులు. ఖరీదైన సామాన్లను ఆశ్రమంలో పోగుచేస్తే వాటిని కాపలా కాయడానికి శిష్యుల సమయం వ్యర్థమవుతుంది అన్నారోసారి. మరో భక్తుడు రమణులకు వెండి పాదుకల పైన బంగారు పువ్వులు తాపడం చేయించి బహుఆనంగా ఇవ్వబోతే 'దేవడిచ్చిన కాళ్ల కన్నా ఇవేం ఎక్కువ కాలం పనిచేవు కదా' అన్నారు.

రమణ మహర్షి సహజ సామగ్రితోనే అనేక వస్తువులు రూపొందించేవారు. ఉన్నవ ఇవిరిగిపోతే మరమ్మతులు చేసేవారు. ఒకసారి ఆయన ధరించే గోచీకి చిరుగులు పడ్డాయి. దాన్ని చూస్తూ ఇంద్రికి వెయ్యి కళ్లన్నట్టుగా నా కౌపీనానికి ఎన్ని కళ్లో' అంటు నవ్వి, తుమ్మ ముల్లును సూదిగా చేసి రంధ్రాలను కట్టేశరు. ఒక బక్తుడు పంఖా ఇవ్వబోతే తన చేతులనూ పక్కనే ఉన్న విసనకర్రనూ చూపిపి.. ఇవి చావా? అన్నారు.



మరోసరి ఒక భక్తురాలు తాను లక్ష తులసీ పత్ర వ్రతం చేయబోతున్నట్టు చెప్పింది. ఆయన ఆందోలనగా వద్దు .. వద్దు తులసీపత్ర వ్రతం చేసే బదులు లక్షసార్లు నీ చేతిని నువ్వుగిల్లుకో న్నారు. లక్ష తులసి ఆకులకు సేకరించేం దుకు లక్ష సార్లు తులసి మొక్కలను గాయపరచొద్దనేది భావం. ఏ రూపంలోనూ ఎవరినీ హింసించకూడదన్నది రమణుల హితబోధ. ❑


ఆధ్యాత్మికం

# షుగర్‌తో డిప్రెషన్ ..

దేశంలోని మెజారిటీ ప్రజలకు తియ్యటి పదార్థాలంటే విపరీతమైన ఇష్టం. కానీ అదే పనిగా తీపి పదార్థాలను తినడం ద్వారా కొవ్వు పెరుగుతందని మనందరికి ఇది వరకే తెలుసు. కానీ ఆశ్చర్యకరంగా తీపి పదార్థాలకు డిప్రెషన్‌కు సంబంధం ఉన్నట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీ నివేదిక తలిపింది. అయితే ఆహార పదార్థాల ద్వారా వ్యక్తి స్పందనలు ఉంటాయని తెలిపింది. కాగా రెండు రకాల షుగర్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. 1.సింపల్ షుగర్ 2. ప్రాసెస్డ్ షుగర్

**సింపల్ షుగర్ :** కూరగాయలు, పండ్లలో సింపుల్ షుగర్ ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు (మినరల్స్) సమృద్ధిగా లభిస్తాయి.

**ప్రాసెస్ట్ షుగర్:** ఇందులో ఏ విధమైన పోషక విలువలు, కేలరీలు ఉండవు. **ఉదా:** చాక్‌లెట్స్, సాఫ్టడ్రింక్స్ (కూల్‌డ్రింక్స్) అయతే మన శరీరంలో తియ్యటి పదార్థాల చేరాక కార్బోహైడ్రేట్స్‌గా ఉన్న పదార్థాలను గ్లూకోజ్‌లోకి మార్చుతాయి. అయితే తియ్యగి పదార్థాలు తింటే ఎక్కువ స్థాయిలో దోపమైన్ విడుదల వుతుంది (సంతోషం కలిగించే హార్మోన్) మరోవైపు ఎక్కువ తియ్యటి పదా ర్థాలు తిన్నట్లయితే షుగర్‌ను స్థిరీకరించేందుకు రసాయన చర్యలు జరుగు తాయి. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ సమస్యలతో బాదపడతారని నివేధిక తెలిపింది. కాగా షుగర్ ఎక్కువగా తీసుకుంటే పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా మానసిక సమస్యలు, డిప్రెషన్‌తో బాధపడతారని సైన్స్ రిపోర్ట్ జర్నల్ అధ్యయనం తెలిపింది. అయితే షుగర్ (తీపి పదార్థాలు)ను అప్పుడప్పుడు మితంగా తీసుకుంటే సమస్యలు ఉండకపోవచ్చని నివేదిక తెలిపింది. మరోవైపు షుగర్



సమస్యతో బాధపడేవాళ్లు బాగా జగ్రత్తతో ఉండాలని అధ్యయనకర్తలు సూచిస్తున్నారు. టైప్ 1 దయాబెటిస్ (మధుమేహం) సమస్యతో బాధపడేవారు ఇన్సూలిన్ మార్పులను గమనించాలి. లేకుంటే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే జీవక్రియల సమతూల్యత కోల్పోయి డిప్రెషన్ సమస్యకు దారితీయొచ్చని ప్లస్ వన్‌జర్నల్ అధ్యయనం పేర్కొంది. ❑




# ఆరంభం అదుర్స్

## వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ బోణీ

### ఆరు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై భారత్ ఘనవిజయం

### ఇండియాను గెలిపించిన కోహ్లీ, కెఎల్ రాహుల్

**చెన్నై:** వన్డే ప్రపంచకప్ 2023లో టీమిండియా శుభారంభం చేసింది. వన్డే క్రికెట్‌లో మరోసారి విశ్వవిజేతగా నిలిచే లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా తొలి అడుగును బలంగా వేసింది. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా ఆదివారం జరిగిన లోస్కోరింగ్ థ్రిల్లర్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్‌లో స్పిన్నర్లు సత్తా చాటగా బ్యాటింగ్‌లో చేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ, క్లాస్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 199 పరుగులకు కుప్పకూలింది. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో మిచెల్ స్టార్క్ విలువైన పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో రవీంద్రజడేజా మూడు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్, హార్దిక్‌పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 41.2 ఓవర్లలో 4 వికెట్లకు 201 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ చెలరేగారు. ఆసీస్ బౌలర్లలోజోష్ హాజెల్ వుడ్ మూడు వికెట్లు తీయగా మిచెల్ స్టార్క్ ఓ వికెట్ తీసాడు. 2 పరుగులు, మూడు వికెట్లు: 200 స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 2 పరుగుల వ్యవధిలోనే టాప్ 3 వికెట్లు కోల్పోయింది. ఆసీస్ పేసర్ల ధాటికి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరిగారు. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో ఓపెనర్ ఇషాన్‌కిషన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగ్గా హాజెల్ వుడ్ వేసిన రెండో ఓవర్‌లో రోహిత్ శర్మ కూడా డకౌటయ్యాడు. రోహిత్ శర్మ వికెట్ల ముందు దొరికిపోయాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇదే ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ కూడా చెత్త షాట్‌తో డకౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లీ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఇక హాజెల్ వుడ్ చేసిన 8వ ఓవర్‌లో విరాట్ కోహ్లీ ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను మిచెల్ మార్ష్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విరాట్ కోహ్లీ జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాడు. పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితమైన ఈ జోడీ క్విక్ సింగిల్స్ డబుల్స్‌పైన పూర్తిగా ఫోకస్ పెట్టింది. దాంతో పవర్ ప్లేలో టీమిండియా 3 వికెట్లకు 27 పరుగులే చేసింది. అనంతరం ఆడమ్ జంపాను కమిన్స్ బరిలోకి దించగా రాహుల్ అటాకింగ్ గేమ్ ఆడాడు. వరుస బౌండరీలతో కాస్త దూకుడు కనబర్చాడు. స్వల్ప లక్ష్యం కావడంతో క్రీజులో సెట్ అయ్యేందుకు ఈ జోడీ టైమ్ తీసుకుంది. ఎలాంటి రిస్క్ లేకుండా నిదానంగా పరుగులు రాబట్టింది. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ 75 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే కెఎల్ రాహుల్ 72 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. హాఫ్ సెంచరీల అనంతరం కూడా ఈ జోడీ ఎలాంటి రిస్క్ షాట్స్ ఆడకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. సెంచరీదిశగా సాగుతున్న విరాట్ కోహ్లీనీ హాజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 165 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనవసర షాట్‌తో కోహ్లీ మూల్యం చెల్లించుకున్నాడు. 15 పరుగుల దూరంలో సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి హార్దిక్‌పాండ్యా రాగా రాహుల్ ధాటికి ఆడి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### డివిలియర్స్ రికార్డు బద్దలు..

## 29 బంతుల్లోనే సెంచరీ

### దేశవాళీ క్రికెట్‌లో రికార్డ్ సృష్టించిన 21 యేండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో అత్యధిక పరగుల రికార్డు బద్దలై ఒక్కరోజు కాకముందే ..లిస్ట్ -ఏ క్రికెట్‌లో పెను విధ్వంసం నమోదైంది. దక్షిణాఫ్రికా దేశవాళీ టోర్నీ ఏది మార్ష్‌కప్"లో భాగంగా 21 ఏండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్ అరుదైన రికార్డు నమోదు చేసుకున్నాడు. కేవలం 29బంతుల్లోనే సెంచరీ చేసి లిస్ట్ ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న రికార్డులను ఫ్రెజర్ తిరగరాశాడు. అయితే డివిలియర్స్ అంతర్జాతీయ స్థాయిలో వెస్టిండీస్‌పై (2015)లో 31బంతులోన్ల సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ పోటీల్లో ఇదే ఫాస్టెస్ట్ కాగా ..లిస్ట్‌ఏలో ఫ్రెజర్ నయారికార్డు నెలకొల్పాడు. టాస్మానియాతో జరిగిన పోరులో సౌత్ ఆస్ట్రేలియా తరున బరిలోకి దిగిన ఫ్రెజర్..తొలుత 18బంతుల్లో ఆఫ్‌సెంచరీ పూర్తిచేసుకున్నాడు.ఆతర్వాత చెలరేగిన ఈకుర్రాడు..మరో 11 బంతుల్లోనే మూడంకెల స్కోరు తనపేరిట లిఖించుకున్నాడు.38బంతుల్లో 125పరుగులు చేసి ఔటయ్యాడు.

### భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేసిన రవితేజ

**హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త:** టాలీవుడ్ మాస్‌మహారాజ్ రవితేజ కొత్త అవతారమెత్తాడు. ఇన్నాళ్లు డాన్సులు, ఫైట్లు యాక్టింగ్‌తో అభిమానులను అలరించిన రవితేజ.. భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేశాడు. మ్యాచ్ జరగుతున్న సమయంలో రవితేజ ప్రత్యక్షమై ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. భారత జట్టు ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో రవితేజ కామెంట్రీ చేశాఉడ. ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.





## ముగిసిన ఆసియా గేమ్స్

### 107 పతకాలతో భారత్ 4వ స్థానం

### తొలిమూడు స్థానాల్లో చైనా, జపాన్, కొరియా

### వచ్చే ఏడాది అతిథ్యం ఇవ్వనున్న జపాన్

**బీజింగ్:** చైనా వేదికగాజరిగిన ఆసియాగేమ్స్‌ను భారత్ ఘనంగా ముగించింది. ఎన్నడూ లేనివిధంగా పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. ఈసారి జరిగిన ఆసియా గేమ్స్‌లో ఏకంగా 107పతకాలను సాధించి మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. రానున్న కాలంలో భారతతీయ క్రీడలోన్ల భారతీయులకు మంచి భవిష్యత్ ఉందని చెప్పడానికి ఈవిజయాలనే నిదర్శనమని చెప్పకనే చెప్పింది. అందుకే ప్రధాని మోడీ సైతం విజేతలను అభినందించారు. ప్రపంచ దేశాలోన్ల భారత్ సగర్వంగా నిలిచేలా మోదీ మెచ్చుకున్నారు. మొత్తం 107 పతకాలతో భారత్ పథకాల పట్టికలో4వ స్థానంలో నిలిచింది. 28 స్వర్ణాలు, 38రజతాలు, 41 కాంస్యలతో కొత్త చరిత్ర సృష్టించింది. చైనా 198స్వర్ణాలు, 108 రజతాలు, 71 కాంస్య పతకాలతో తొలిస్థానంలో నిలవగా..జపాన్ రెండోస్థానంలో ,కొరియా మూడోస్థానంలో నిలిచాయి. ఆసియాక్రీడల్లో మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటివరకు భారత్ మొత్తంగా 753 పతకాలను సాధించింది. ఇందులో 173స్వర్ణాలు, 238రజతాలు,348 కాంస్యలు ఉన్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా 254 పతకాలు రాగా, అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. రెజ్లింగ్ ,షూటింగ్‌లలో వరుసగా 59,58 పథకాలు భారత్ ఖాతాలోకి చేరాయి. కాగా వచ్చే ఏడాది ఆసియా క్రీడలకు జపాన్ ఆతిథ్యం ఇవ్వనుంది.

## ఆర్థికమాంద్యం దిశగా అమెరికా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** త్వరలోనే అమెరికా తీవ్ర ఆర్థికమాంద్యంలోకి జారుకోబోతోందని ఇండియన్ టాప్ ఎకనామిస్టుల్లో ఒకరైన యాక్సిస్ బ్యాంకు చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా హెచ్చరించారు. ఇది ఇండియన్ జిడిపిలో ప్రధాన భాగమైన సర్వీస్ సెక్టార్‌పై తీవ్ర ప్రభావాన్ని



చూపుతుందని ఆయన తెలిపింది. ఇండియన్ బాండ్, ఈక్విటీ మార్కెట్లపై యుఎస్ రెసిషన్ పెనుప్రభావం చూపుతుందని చెప్పారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఆధార్) కు నీలకంఠ్ మిశ్రా టైమ్ చైర్ పర్సన్‌గా కూడా గతంలో వ్యవహరించారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన యుఎస్ ఆర్థికమాంద్యంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈయేడాదే అమెరికా ఆర్థికమాంద్యంలోకి జారుకో బోతోందని నీలకంఠ్ మిశ్రా తెలిపారు. యుఎస్ ఆర్థిక లోటు ఆ దేశ జిడిపిలో ఈ యేడాది మరో 4శాతం పెరిగిందని చెప్పారు. ఒకవేళ వచ్చే యేడాది అమెరికా తన ఆర్థిక లోటును ఫ్లాట్‌గా ఉంచినా, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళుతుందని, ఇదే అతి పెద్ద సమస్య అని తెలిపారు. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడంతో యుఎస్ బాండ్లు కొనేందుకు ఎవరూ వేచిచూడడంలేదని చెప్పారు. కీలక వడ్డీరేట్లు పెరుగుతున్నాయని, దీంతో ప్రపంచవ్యాప్త డిమాండ్‌పై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కారణాల వల్ల రాబోయే ఆర్థిక మాంద్యం తీవ్ర స్థాయిలో ఉంటుందనిచెప్పారు. యుఎస్‌రెసిషన్ ఇండియాపై నాలుగు విధాలుగా తీవ్ర ప్రభావం చూపుతుందని నీలకంఠ్ మిశ్రా తెలి పారు. సర్వీస్ సెక్టార్ తీవ్రంగా ప్రభావితమవుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే సర్వీసెస్ వృద్ధి రేటు నెమ్మదించిందని, ఇది మరింత నెమ్మదిస్తుందని తెలిపారు. ఐటి సర్వీసెస్ ఇండస్ట్రీ, బిజినెస్ సర్వీసెస్ ఎగుమతులు దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. ఇండియన్ ఎక్స్ పోర్ట్స్‌లో 10 శాతం సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ సెక్టార్ పతనమైతే మన జిడిపి ఒకశాతం వృద్ధి రేటును కోల్పోతుందని తెలిపారు. అమెరికా ఆర్థికమాంద్యం ప్రభావం చూపే రెండో విభాగం వస్తు ఎగుమతులని మిశ్రా చెప్పారు. మన దేశ వస్తు ఎగుమతులకు డిమాండ్ పడిపోతుందని తెలిపారు. ఇప్పటికే చైనా, జపాన్, యూరోపియన్ దేశాల ఎగుమతులపై ప్రభావం ప్రారంభమయిందని చెప్పారు. ఇండియా ఎదుర్కోబోయే అతిపెద్ద సమస్య, ఈ దేశాలన్నీ వాటి ఉత్పత్తులను ఇండియాలో డంప్ చేస్తాయని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన ఇండియాలో డిమాండ్ ఎప్పటి మాదిరిగానే సాధారణంగా ఉంటే, ప్రపంచంలోని ప్రతి ఉత్పత్తిదారుడు తన ఉత్పత్తులను మన దేశంలో అమ్ముకోవడానికి ప్రయత్నిస్తాడని చెప్పారు. ఇది మన స్వదేశీ కంపెనీలపై పెను ప్రభావం చూపుతుందని అన్నారు. ఇది మూడో అతిపెద్ద సమస్య అని చెప్పారు. అమెరికా ఆర్థికమాంద్యం ఆ దేశ గవర్నమెంట్ బాండ్ల రాబడిపై ప్రభావం చూపుతుందని మిశ్రా తెలిపారు. దీని కారణంగా ఇతర దేశాల కేపిటల్ కాస్ట్ పెరుగుతుందని చెప్పారు. ఇండియాలోని అతిపెద్ద రుణగ్రహీతలైన ప్రఖ్యాత స్టీల్ కంపెనీల వంటి వాటికి ఇంతకుముందు డాలర్ లోన్స్ ఈజీగా దొరికేవని, గత 6 నుంచి 8నెలలుగా అలాంటి లోన్లు దొరకడంలేదని తెలిపారు. ఇది బాండ్ మార్కెట్స్, ఈక్విటీ మార్కెట్స్‌పై పెను ప్రభావంచూపుతుందని, ఈమార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతాయన్నారు. గత రెండు, మూడు రోజులుగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయని, ప్రజల ఆర్థికమాంద్య భయాలే దీనికి కారణమని మిశ్రా తెలిపారు. వచ్చే యేడాది మే-జూన్ సమయానికి ఆయిల్ ధరలు మరింత తగ్గే అవకాశం చెప్పారు.

## సుజ్లాన్ ఎనర్జీ ఇన్వెస్టర్లకు లాభాలే లాభాలు!

**ముంబై, అక్టోబరు 8:** కొత్త ఆర్థిక సంవత్సరం 2023-24 ప్రారంభమైన తర్వాత సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు అప్‌ట్రెండ్‌లో ఉన్నాయి. మార్చి 2023 చివరి నాటికి సుజ్లాన్ షేర్లు ఒక్కొక్కటి రూ.7.05 స్థాయికి పడిపోయాయి. అప్పటి నుంచి సుజ్లాన్ షేర్ దర ఆకాశాన్ని తాకింది. గత ఆరు నెలల్లో ఈ పెన్నీ స్టాక్ భారతీయ స్టాక్ మార్కెట్ 2024లో డెలివరీ చేసిన దలాల్ స్ట్రీట్ మల్టీబ్యాగర్ స్టాక్‌లలో ఒకటిగా నిలిచింది. కంపెనీ తన రుణ తగ్గింపు ప్రణాళికలను ప్రకటించిన తర్వాత సుజ్లాన్ షేర్ల కొనుగోలు పెరిగింది. కంపెనీ ఇటీవల ఆర్డర్లు వచ్చాయని, ఇది కంపెనీ ఆర్డర్ బుక్, ఫండ మెంటల్స్‌ను బలోపేతం చేసిందని నిపుణులు చెబుతున్నారు. 'సుజ్లాన్ ఎనర్జీ షేరు ధర గత 5 నెలల్లో ఆకాశానికి చేరింది. ప్రస్తుతం 5 మే 2023 న 8.65 రూపాయల నుంచి రూ.29.25 కి చేరుకుంది. 238శాతం రాబడి ఇస్తోంది. ఈ చర్య ప్రధానంగా దాని రుణ తగ్గింపు ప్రణాళిక ద్వారా జరుగుతుంది. ఇటీవల పవన శక్తి ప్రాజెక్ట్ కోసం గణనీయమైన ఆర్డర్‌ను పొందింది. కొన్ని బ్రోకరేజ్ సంస్థల చే కొనుగోలుగా సిఫార్సు చేశాయి' అని



మార్కెట్ నిపుణులు వెల్లడించారు. సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ భారతదేశ దేశీయ మార్కెట్‌లో 33 శాతం మార్కెట్ వాటాను పొందిందని తెలిపారు. ఇది ప్రపంచవ్యాప్తంగా 20 జిడబ్ల్యూ కార్యాచరణ పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. దాని పోటీదారుల కంటే చాలా ముందుందని పేర్కొన్నారు. దాని ప్రస్తుత ఆర్డర్‌బుక్ 1.5జిడబ్ల్యూ తదుపరి 2 సంవత్సరాలలో అమలు చేయడానికి మంచి సూచనగా ఉందన్నారు. రూ.2 వేల కోట్ల అర్హత కలిగిన సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా వచ్చిన మొత్తం టర్మ్ రుణాన్ని తిరిగి చెల్లించడం ద్వారా సుజ్లాన్ విజయవంతంగా రుణాన్ని తగ్గించుకుంది. ఈ క్రిసిల్ ఫలితంగా సానుకూల దృక్పథంతో దాని రేటింగ్‌లను బిబిబిప్లస్/ఎ2కి రెండు నాచ్‌లు అప్‌గ్రేడ్ చేసింది అని కూడా వివరించారు.

## కృత్రిమ మేధస్సుతో ఉద్యోగాలకు ధోకా లేదు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** గత కొంతకాలంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలు ఎక్కువగా వినిపించాయి. ఉద్యోగులు కూడా ఏఐతో ప్రమాదమేనని భావించారు. అయితే క్రమంగా ఏఐపై ఉన్న ప్రతికూల అభిప్రాయం మారుతోంది. ఏఐ అందుబాటులోకి వస్తున్న కొద్దీ ఏఐ ఉద్యోగాలను భర్తీ చేయదని, వివిధ రంగాలు, ఉద్యోగాల్లో కొత్త పనితీరును, మార్గాలను ఆవిష్కరిస్తుందని ఆటోమేషన్ ఎనీవేర్ ఆధ్వర్యంలో జరిగిన ఇమేజిన్-2023 కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్త టెక్నాలజీ ద్వారా ఉత్పాదకత మెరుగుపడుతుంది. ముఖ్యంగా ఉద్యోగులు, కార్మికుల పనితీరును ఏఐ మెరుగుపరుస్తుంది. ఇటీవల పరిణామాల్లో ఏఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొన్ని సందర్భాల్లో ఉద్యోగుల ఉత్పాదకత పెరగ్గా, కొందరి ఉపాధి పోయింది. అయితే రానున్న రోజుల్లో కొత్త టెక్నాలజీ పూర్తిస్థాయి అందుబాటులోకి వస్తే కంపెనీలు ఉద్యోగులను తొలగించడం కంటే వారి నైపుణ్యాన్ని పెంచేదిగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు కూడా ఏఐ స్కిల్స్ మెరుగు పరుచుకుంటే ఉద్యోగాల విషయంలో ఆందోళనలు ఉండవని పేర్కొన్నారు.




## వాణిజ్యం

## యేడాది చివరికల్లా 3 కోట్లకు 5జి యూజర్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** దేశంలో 5జి నెట్‌వర్క్ సేవలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. ప్రధాన నగరాలతో పాటు చిన్న పట్టణాల్లోనూ ఆల్ట్రా హై-స్పీడ్ సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటివరకూ దేశీయంగా దాదాపు కోటి మంది 5జి స్మార్ట్‌ఫోన్‌లను వినియోగిస్తున్నారు. యేడాది చివరి నాటికి ఇది మూడు కోట్లకు చేరుకోవచ్చని ఎరిక్సన్ అంచనా వేసింది. ఇటీవల 5జి సేవల వినియోగం గురించి ఎరిక్సన్ అంతర్జాతీయంగా సర్వే చేపట్టింది. ఆ నివేదిక ప్రకారం, భారత్‌లో 5జి ఇంటర్నెట్‌ను విడియో కాల్, మొబైల్ గేమ్‌లు, హై-క్వాలి టీ విడియో స్ట్రీమింగ్‌ల కోసం ఎక్కువగా వాడుతున్నారు. అమెరికా, చైనా, బ్రిటన్, దక్షిణ కొరియా లాంటి దేశాల కంటే భారత్‌లోవారానికి 2 గంటలు ఎక్కువ 5జి సేవలను ఉపయోగిస్తున్నారు. 15శాతం మంది గేమింగ్, విడియో స్ట్రీమింగ్, మ్యూజిక్ కోసం ఇప్పు దున్న ధరల కంటే 14 శాతం ఎక్కు వ చెల్లించి 5 డేటా ప్లాన్‌లను వాడు తున్నారు. దేశంలో యూజర్లు 4జి తో పోలిస్తే 5జి నెట్‌వర్క్ విషయంలో 30శాతం ఎక్కువ సంతృప్తికరంగా ఉన్నారని ఎరిక్సన్ సర్వేలో తేలింది. గతేడాది అక్టోబరు 1 నుంచి దేశీయంగా 5జి సేవలు మొదలయ్యాయి. ఈ యేడాది కాలంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌కు మాత్రమే 5జి విభాగంలో ఆధిపత్యం కలిగి ఉన్నాయి. 5జి సేవలను వేగవంతం చేసేందుకు ఈ కంపెనీలు వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నాయని నివేదిక పేర్కొంది.




## లిమిట్స్ దాటి ట్రాన్సాక్షన్స్ చేసే వారికి అలర్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రస్తుతం దేశ వ్యాప్తంగా చెల్లింపులు పూర్తిగా డిజిటలైజేషన్ అవుతున్నాయి. దీంతో ఖర్చుచేసే ప్రతిరూపాయి ప్రభుత్వానికి లెక్కలు చేరుతున్నాయి. కాబట్టి పరిమితులకు మంచి చేసే ట్రాన్సాక్షన్లకు లెక్కలు చెప్పాల్సిందే, టాక్స్ కట్టాల్సిందే. ఆస్తుల క్రయ విక్రయాలు: ఎవరైనా వ్యక్తి రూ.30 లక్షలు లేదా అంత కంటే ఎక్కువ విలువైన ఆస్తులను కొన్నా లేకపోతే అమ్మినా సదరు లావాదేవీల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ పన్ను శాఖకు తెలియచేస్తుంది. అందువల్ల పెద్ద మొత్తాలతో ఇళ్లు, పొలాలు, స్థలాలు, అపార్ట్‌మెంట్స్ వంటి రియల్ ఎస్టేట్ ట్రాన్సాక్షన్లు చేసేవారు తప్పకుండా ఐటి అధికారుల రాడార్‌లో ఉంటారని గుర్తుంచుకోవాలి. వీటిని సదరు వ్యక్తుల ఐటి రిటర్న్‌లో క్రాస్ వెరిఫై చేస్తుంది. కాబట్టి వీటి వివరాలు మిస్ కాకుండా రిటర్న్ దాఖలులో వెల్లడించడం మంచిది. క్రెడిట్ కార్డు బిల్లులు: ప్రస్తుతం దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం రికార్డు స్థాయిలకు చేరుకుంటోంది. చాలా మంది ఇతరుల కోసం కూడా తమ కార్డులను ఇస్తున్నారు. ఎవరైనా కార్డుదారు ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి క్రెడిట్ కార్డు




బిల్లులు చెల్లించినట్లయితే ఆ వివరాలను ఫైనాన్స్ సంస్థలు పన్ను శాఖకు అందిస్తాయని గుర్తుంచుకోండి. మీ పాన్ వివరాలతో ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేస్తూనే ఉంటాయి. సేవింగ్స్ అకౌంట్ ట్రాన్సాక్షన్స్: ఆర్థిక సంవత్సరంలో సేవింగ్ అకౌంట్‌లో మొత్తం ట్రాన్సాక్షన్లవిలువ రూ.10 లక్షలకు మించితే వాటి వివరాలను తప్పకుండా ఐటి అధికారులు పరిశీలిస్తారు. ఇదే క్రమంలో వ్యాపారులు వినియోగించే కరెంట్ అకౌంట్‌లో యేడాదిలో రూ.50 లక్షలకు మించి జరిగే లావాదేవీలను పరిశీలిస్తారు. ఇదే క్రమంలో రూ.10 లక్షలకు మించి చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా పన్ను అధికారుల పరిశీలన తప్పకుండా ఉంటుంది. పెట్టుబడులు: ఆధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఐటి అధికారులు మనం చేసే షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్ వంటి పెట్టుబడుల విషయంలో రూ.10 లక్షలకు మించి చేసే ట్రాన్సాక్షన్లను పరిశీలిస్తారు. దీనికి తోడు విదేశీ కరెన్సీల్లో రూ.10 లక్షలకు మించి చేసే అన్ని ట్రాన్సాక్షన్ల విషయంలో వివరాలు అందించాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపులకు రిటర్న్ ఫైల్ చేసే సమయంలో పైన పేర్కొన్న ట్రాన్సాక్షన్ వివరాలు అందించకపోతే తప్పకుండా నోటీసులు వస్తాయి. వీటికి సంబంధించి ఆదాయ వనరులను సంబంధిత రుజువులను టాక్స్ పేయర్స్ చూపించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No.